www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

మంగళవారం 08 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 307 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## నరేంద్ర మోడీ గారికి ఆదిలాబాద్ జిల్లా తరపున ధన్యవాదాలు

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ అదిలాబాద్ ఎయిర్ ఫోర్స్, తోపాటు విమానాశ్రయం ఏర్పాటు కోసం గత పదిలుగా చేసిన పోరాటం వల్లే సాధ్యపడింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి సహకరించడం శుభ పరిణామం అని చెప్పారు. త్వరలోనే భూసేకరణ 2 లో..



## సీఎం రేవంత్ తో భేటీ అయిన సింగపూర్ కౌన్సిల్ బృందం

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 7:**
చెన్నైలోని సింగపూర్ కాన్సూల్ జనరల్ ఎడ్గర్ పాంగ్ (ఎడ్గర్ ప్యాంగ్ , ది సింగపూర్ కాన్సుల్ జనరల్ ఇన్ చెన్నై ) నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా సోమ వారం నాడు భేటీ అయింది. జూబ్లీహిల్స్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పాంగ్ తో పాటు సమావేశంలో కాన్సూల్ (పొలిటికల్) వైష్ణవి వాసుదేవన్ , ఫస్ట్ సెక్రటరీ (ఎకానమిక్) వివేక్ రఘు రామన్, ఎంటర్ ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్ (ఇండియా – సౌత్) డేనిస్ టామ్ తో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ , హైదరాబాద్ రీజినల్ పాస్ పోర్ట్ అధికారిణి జొన్నలగడ్డ స్నేహజ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు అక్కరకురాని సభ కోసం 1213 ఎకరాలను బీఆర్ఎస్ పార్టీ ధ్వంసం చేస్తోంది

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 7:**
బీఆర్ఎస్ పార్టీ సభ కోసం ఏకంగా 1213 ఎకరాల భూమిని చదును చేస్తున్నారని ఇది ఎందుకు పనికి వస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు, అక్కరకు రాని సభ పెడుతూ 1213 ఎకరాల్లో ఉన్న



చెట్లను నరికి తొలగిస్తున్నారని ఈప్పుడు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న విధ్వంసం పై సమాధానం చెప్పాలని మంత్రి ప్రభాకర్ డిమాండ్ చేశారు,కాగా రాష్ట్ర భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వ భూమి 4వందల ఎకరాలను చదును చేస్తే జరగరాని అనర్థం ఏదో 2 లో..

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

- కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ
- పోలీసులను ఆదేశించిన డిప్యూటీ సిఎం భట్టి
- టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

*వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు.*



**హైదరాబాద్,ఏప్రిల్ 7( వెలుతురు):**
కంచ గచ్చిబౌలి భూములసోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ 2 లో..

## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

- ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్7( వెలుతురు):**
ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను 2 లో..



## స్టాక్ మార్కెట్ పెట్టుబడులు అనుకూలం కావు

- మార్కెట్ల కుదేలుపై రాహుల్ వ్యాఖ్యల



**పాట్నా,ఏప్రిల్ 7( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత స్టాక్ మార్కెట్ల పతనంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. స్టాక్ మార్కెట్లో అపరిమిత డబ్బు సంపాదిస్తున్నప్పటికీ, అందరికీ దాని ప్రయోజనం లభించదని ఆయన 2 లో..

## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

- గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు
- పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం

2 లో..

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కగూటి పక్షులే
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్7( వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల 2 లో..

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

- మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె
- టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు




**హైదరాబాద్,ఏప్రిల్ 7( వెలుతురు):**
ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఏసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు 2 లో..

# గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

- గత ఐదేళ్లలో కనీసం రోడ్లను కూడా వేయలేదు
- చంద్రబాబును కోరిన వెంటనే 49కోట్లు విడుదల
- అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం

**విశాఖపట్టణం,ఏప్రిల్7( వెలుతురు):**
గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు

2 లో..


# ఆక్వాపై ట్రంప్ సుంకాల దెబ్బ

- రొయ్యల ఎగుమతులపై తీవ్ర ప్రభావం
- ఆందోళనకు దిగిన రొయ్య రైతులు
- క్రాప్ హాలిడే పాటించాలని నిర్ణయం
- రైతులను ఆదుకోవాలని కేంద్రానికి చంద్రబాబు లేఖ



**అమరావతి,ఏప్రిల్ 7( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే ఆక్వా ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది.. అమెరికా నిర్ణయం అమల్లోకి వచ్చిన కొద్దిగంటల్లోనే రొయ్యల ధరలు దారుణంగా పడిపోయాయి.. విదేశాలకు ఎగుమతి అయ్యే రొయ్యలు ఒక్కో కేజీ కి 50 రూపాయల వరకు ధరలు పడిపోయాయి. దీంతో రొయ్య సాగు చేసే రైతుకు తీవ్ర నష్టం ఏర్పడింది. అమెరికా మార్కెట్లో ఆధారం చేసుకుని పశ్చిమ గోదావరి నుంచి ఏటా 18 వేల కోట్ల రూపాయల పైగా విలువచేసే రొయ్యలు ఎగుమతి అవుతూ ఉంటాయి. ఈ క్రమంలో ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమిస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఆక్వా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రానికి లేఖ రాసినట్టు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల తో భారత్ ఒక్కటే కాదు ప్రపంచ దేశాలు నష్ట పోతున్నాయని, ప్రత్యామ్నాయ మార్గాల గురించి అధికారులు, ఆక్వా పరిశ్రమ ప్రతినిధులతోను సమావేశం అవుతామని సీఎం చంద్రబాబు తెలిపారు. అమెరికా సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు ఇచ్చేలా చూడాలని కేంద్రానికి రాసిన లేఖలో కోరారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రస్తుతం 20 కౌంట్, 30 కౌంట్, 40 కౌంట్ రొయ్యలు అమెరికాకు ఎగుమతి అవుతాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఎగుమతి దారులు వాటిని కొనుగోలు చేయట్లేదు. మరొక ఐదారు రోజులు వేచి చూడాలనే ఆలోచనతో రైతులు పట్టుబడులు సాగించడంలేదు. ఇక 100 కౌంటు రొయ్యల ధరల సైతం కేజీకి 40 రూపాయల వరకు తగ్గ 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## ప్రజలకు అక్కరకురాని సభ కోసం 1213 ఎకరాలను బీఆర్ఎస్ పార్టీ ధ్వసం చేస్తోంది

జరిగిపోయింది అన్నట్టు ఉత్తుత్తి ప్రచారాలతో ఊరు మొత్తం ఏకం చేసిన పింకీలు ఇప్పుడు తమ పార్టీ రజతోత్సవ సభ కోసం హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 1213 ఎకరాలను అ భూముల ఎకరాల్లోని చెట్లు నరకడం మొదలు పెట్టిందన్నారు.ఒక పక్క ప్రకృతి పై ప్రేమ ఉన్నట్టు దొంగ ఏడుపులు మరో పక్క ఆ ప్రకృతికి తూట్లు పొడుస్తూ రజతోత్సవ సభలంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు,ఇది కాదా ప్రకృతికి ద్రోహం చేయడం?! ఇది కాదా పర్యావరణానికి హాని చేయడం ?! ఇది కాదా మూగ జీవుల గోస పెట్టడం?! అని మంత్రి బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు, ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు,

## సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ–, హాస్పిటాలిటీ–, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.

### స్టాక్ మార్కెట్ పెట్టుబడులు అనుకూలం కావు

పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు స్టాక్ మార్కెట్‌లో పతనానికి దారితీశారు. ఇక్కడి ప్రజలలో ఒక శాతం కంటే తక్కువ మంది స్టాక్ మార్కెట్లో తమ డబ్బును పెట్టుబడి పెట్టారు. అంటే స్టాక్ మార్కెట్ మీకు అనువైన స్థలం కాదు. దానిలో అపరిమిత డబ్బు సంపాదిస్తారు. కానీ మీరు దాని ప్రయోజనం పొందలేరు ఏప్రిల్ 2న, అధ్యక్షుడు ట్రంప్ స్నేహపూర్వక దేశాలు సహా అమెరికాకు వచ్చే దాదాపు అన్ని దిగుమతులపై రెసిప్రోకల్ టారిఫ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో మన వస్తువులపై 26 శాతం పన్ను కూడా ఉంది. ఈ చర్య ఇవాళ సోమవారం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున షేర్ల అమ్మకాలకు దారితీసింది. భారతదేశ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సూచీ ఇంట్రాడే ట్రేడ్‌లో దాదాపు 4,000 పాయింట్లు– పడిపోయింది.

### ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టిసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ–సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి–టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు– పీఆర్సీ లేదు.. ఇటు– జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7( వెలుతురు):**

పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్ధిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు–బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఊర, ఐఊర మరియు ఒక్షఊ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ– ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

(మొదటి పేజీ తరువాయి..)

భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి.. చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకీ ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

# గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం తోణం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటు న్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపోతే అడవి తల్లి బాట' పేరుతో గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయిలో రోడ్ల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో అడుగులు పడనున్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో రెండు రోజులపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. అల్లూరు సీతారామరాజు జిల్లాలో రెండు రోజులపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. సోమవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయం నుంచి నేరుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడు గ్రామంలోని గిరిజన ఆవాసాలను సందర్శించారు. అడవి తల్లి బాట పేరిట చేపట్టే రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. 8వ తేదీ ఉదయం అరకు మండలం, సుంకరమిట్టలో పర్యటించనున్నారు. అక్కడ నిర్మించిన ఉడెన్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. తర్వాత అక్కడి నుంచి విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కుకు పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. అక్కడ ఎకో టూరిజంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఎకో టూరిజంకు ఉన్న అవకాశాలపై చర్చించనున్నారు. గిరిజన గ్రామాల మధ్య అనుసంధాన రోడ్ల అభివృద్ధి, రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రోత్సాహంపై పవన్ కళ్యాణ్ ప్రధాన దృష్టిసారించనున్నారు.

# ఆక్వాపై ట్రంప్ సుంకాల దెబ్బ

(మొదటి పేజీ తరువాయి..)

ముఖం పట్టాయి.. రొయ్యలు చెరువులో ఉన్నంతకాలం వాటికి మేత, మందులు, కరెంట్ ఖర్చులు రైతులకు తప్పవు. చెరువులో వేసిన పిల్లలు 80 శాతం వరకు పెరిగితే పెట్టిన పెట్టు–బడులు తిరిగి వచ్చే పరిస్థితి ఉంటుంది. ఇప్పుడు 100 శాతం రొయ్యలు పెరిగినా.. ధరలు పడిపోవడంతో ఎకరానికి రైతుకు రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు నష్టం వచ్చేలా కనిపిస్తోంది. రిటైల్ షాపుల్లో సైతం రొయ్యల ధరల శాతం తగ్గినా కొనుగోళ్లు ఆశించిన స్థాయిలో కనిపించడంలేదు. ఆక్వా సాగులో ప్రతి ఏటా ఎదురవుతున్న సమస్యలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి విపత్తులు, ప్రతికూల మార్కెట్ పరిస్థితులు రైతులకు ఊపిరాడకుండా చేస్తోంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు లక్ష పదివేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతుంది. ట్రంప్ అమెరికాకుఎగుమతయ్యే భారత ఉత్పత్తులపై సుంకాలువిధించటంతో ఇప్పటి వరకు ఆక్వా రంగంలోఉన్న సానుకూల పరిస్థితులు తల్లకిందులయ్యాయి. రొయ్య ధరలు తగ్గితే ఆ ప్రభావం ఇతర రంగాలపైన తీవ్రంగా కనిపిస్తుంది. రొయ్య పిల్లల తయారీ కేంద్రాలు, ఫీడ్, మందుల తయారీ కేంద్రాలు, ఐస్ ప్లాంట్లు–, చెరువుల్లో ఆక్సిజన్ ఫ్యాన్లు, మోటర్లు అద్దెకు ఇచ్చే వ్యాపారాలు ఇలా అనేక రంగాలు ఆహ్వానం పైన ఆధారపడి ఉన్నాయి. ఆక్వా రైతులను ఆదుకునేందుకు వీడు ధరలు తగ్గించాలని కొనుగోళ్లు చేపట్టాలని రైతుల

డిమాండ్ చేస్తున్నారు. లేదంటే రొయ్యల సాగుకి క్రాప్ హాలిడే ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. రొయ్యల సాగు తగ్గితే వీరందరికీ ఉపాధి కష్టమవుతుంది. ట్రంప్ రొయ్యల ఎగుమతి పై 26 శాతం పన్ను విధింపు చేయడంతో ఆక్వా రైతులు ఇప్పటికే రోడ్డెక్కారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పూలపల్లి వై జంక్షన్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. రైతులను ఆదుకునే చర్యలు తీసుకోకుంటే జై భారత్ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు నెలల పాటు క్రాఫ్ హాలిడే ప్రకటించినట్లు తీర్మానించారు. క్రాఫ్ హాలిడేలో పాలకొల్లు, నరసాపురం, ఆచంట రైతులు పాల్గొంటారని మాకు అనుబంధ సంస్థలైన తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రైతుల సైతం మాకు మద్దతుగా క్రాఫ్ హాలిడేకు సహకరించాలని కోరుతామని ప్రస్తుతం మూడు నెలలు ప్రకటించామని రానున్న రోజుల్లో ఇది 6 నెలలు సంవత్సరం వరకు అయిన ఫ్లాంట్లు– దిగి రాకపోతే కొనసాగిస్తామని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తెలిపారు.

### తక్షణమే విద్యార్థుల పై నమోదు కేసులను

# ఉపసంహరించాలి

**ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క పోలీసులకు ఆదేశం**

**సచివాలయంలో జరిగిన మంత్రి వర్గ ఉప సంఘ సమావేశం**

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరు**

**(రాపర్తి భాస్కర్ గౌడ్ )**
**వెలుతురు, హైదరాబాద్**
**బ్యూరో ఏప్రిల్ 7:**




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉప సంహరించుకోవాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను సోమవారం నాడు ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెచ్ సీ యూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చర్చలు జరిపారు,ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,ఏఐసీసీ సభ్యులు వంశీచంద్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ గారికి ఆదిలాబాద్ జిల్లా తరపున ధన్యవాదాలు

మౌలిక వస్తువుల ఏర్పాటు జరుగుతుందని నరేంద్ర మోడీ ప్రత్యేకంగా అదిలాబాద్ జిల్లాపై దృష్టి సారించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే జిల్లాకు రావలసిన కేంద్ర ప్రాజెక్టులు రాలేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. బీజేపి ఎంపీ, ఎమ్మెల్యే గెలిస్తే ఏమవుతుందని అన్న నాయకులకు ఎయిర్ ఫోర్స్, ఎయిర్ షిఫ్ట్ సమాధానం అని తెలిపారు. జిల్లా ప్రజల కల ఎయిర్ పోర్టు మంజూరు చేసినందుకు ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు . కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు. లాలా మున్నా మయూర్ చంద్ర నగేష్. జోగు రవి వేద వ్యాస్ దినేష్ మాటోలియా. కృష్ణ యాదవ్ . రత్నాకర్ రెడ్డి. శ్రీనివాస్ సుభాష్. రాకేష్ భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ముద్ర యోజన భారత్ పురోగమనానికి ఉత్ప్రేరకం



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
యూపీఏ హయాంలో ఆర్థిక వ్యవస్థ పెద్దగా పురోగమించింది ఏమీ లేదు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తులకు, శక్తిమంతులకు మాత్రమే రుణాలు దొరికే రోజులవి. సగటు పౌరునికి కనీసం దాని మాట తలుచుకునే అవకాశం కూడా ఉండేది కాదు. రాజకీయ పలుకుబడి ఉపయోగించ ఒక ఫోన్ కాల్ తో చిన్న పారిశ్రామికవేత్తల కంటే బడా వ్యాపారవేత్తలు ఇట్టే రుణాలు పొందేవారు. తగిన పలుకుబడి లేకపోవడం, కట్టలు కట్టలుగా పేపర్లు నింపాల్సి రావడం వల్ల చిన్న వ్యాపార వర్గాలు, సూక్ష్మ వ్యాపారులు ఈ రుణాలను పొందడం సంక్లిష్టంగా ఉండేది.
బ్యాంకులు పెద్ద పెద్ద సంస్థలకు నిర్లక్ష్యంగా రుణాలు ఇవ్వడంతో నిరర్ధక ఆస్తులు (ఎన్పీఏలు) పేరుకుపోయి నిజమైన రుణగ్రహీతలకు రుణాలు పొందడం కష్టంగా మారింది. చిన్న రైతులు, చిన్న తరహా వ్యాపారాలు చేసుకునేవాళ్ళు అసంఘటిత రంగం లోని రుణదాతలపై ఆధారపడాల్సి వచ్చేది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చిందే "ముద్రా". ఇది ఒక తాజా, సమ్మిళిత విధానాన్ని అందించింది. ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లడానికి తమకు అవసరమైన రుణాల్ని పొందే అవకాశాన్ని కల్పించింది.
2015, ఏప్రిల్ లో ఈ ముద్రా పథకాన్ని ప్రారంభించింది లగాయతు ఇప్పటివరకు రూ.32.61 లక్షల కోట్ల విలువైన 52 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయి. ఇది దేశవ్యాప్తంగా ఔత్సాహిక పారిశ్రామిక విప్లవానికి ఆజ్యం పోసింది. పెద్ద నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా, వ్యాపార వృద్ధి ఇప్పుడు చిన్న పట్టణాలు, గ్రామాలకు విస్తరిస్తోంది. ఫలితంగా మొదటిసారి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేవారికి ఇది ఎంతో తోడ్పాటును అందిస్తోంది. ప్రజల దృక్పథంలో మార్పు రావడం ఇందుకు నిదర్శనం. ప్రజలు ఇకపై ఉద్యోగార్థులు కాదు ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారు.
ఈ పథకం కింద శిశు (రూ. 50,000 వరకు రుణం) కిశోర్ (రూ. 50,000 కు పైబడి, రూ. 5 లక్షల వరకు రుణం) తరుణ్ (రూ.5 లక్షలకు పైబడి రూ.10 లక్షల వరకు రుణం) వంటి మూడు విభాగాల తో పాటు తరుణ్ ప్లస్ (రూ.10 లక్షల నుంచి 20 లక్షల వరకు రుణం) కింద రుణాలు పొందవచ్చు. ఏళ్ళు గడిచేకొద్దీ ముద్రా యోజన భారత ఔత్సాహిక పారిశ్రామికుల ముఖ చిత్రాన్ని మార్చివేయడమే కాదు. ఆర్థిక సమ్మిళతత్వానికి (ఫైనాన్సియల్ ఇంక్లూజన్) ఒక నమూనాగా ప్రపంచ గుర్తింపును పొందింది.

### ముద్రా తెచ్చిన విస్తృత మార్పులు

చాలా మందికి, ముఖ్యంగా గ్రామీణ, సెమి-అర్బన్ ప్రాంతాలలోనివారికి ఈ ముద్రా రుణాలు వ్యాపారాలు ప్రారంభించడానికి తొలి ఆలంబనగా నిలిచాయి. ఒకళ్ళిద్దరు వ్యక్తిగతంగా సాధించిన విజయం కంటే.. ఎంతోమందికి ఈ ముద్రా యోజన విస్తృత ఆర్థిక ప్రయోజనాలను కల్పించింది. 2024లో స్కాచ్ రూపొందించిన "ఔట్కమ్స్ ఆఫ్ మోడీనామిక్స్ 2014-24" నివేదిక ప్రకారం... 2014 నుంచి ప్రతి సంవత్సరం సగటున కనీసం 5.14 కోట్ల మానవ-సంవత్సరాల ఉపాధిని సృష్టించారు. ప్రధాన మంత్రి ముద్రా యోజన (పీఎంఎంవై) 2014 నుంచి సంవత్సరానికి సగటున 2.52 కోట్ల స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించింది. ఇందుకు ఒక ఉదాహరణ జమ్మూ & కాశ్మీర్‌బీ ముద్రా పథకం కింద ఈ రాష్ట్రం ఎంతో ప్రయోజనం పొందింది. జమ్మూ & కాశ్మీర్లో 20,72,922 రుణాలు మంజూరు చేయడమే ఇందుకు ప్రబల నిదర్శనం. అసంఘటిత రంగ వ్యాపారాలను సంఘటితం చేయడం ద్వారా, పీఎం ముద్రా పథకం దేశంలో పన్ను పరిధిని పెంచింది. ఆర్థిక లావాదేవీల విధానాలను బలోపేతం చేసింది. యువతలో... ముఖ్యంగా చిన్న పట్టణాలు, గ్రామాలలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న భావాన్ని పీఎంఎంవై పెంచింది. రూ. 10 లక్షల కోట్ల విలువైన రుణాలు ఈ కొత్త పారిశ్రామికవేత్తలకు దోహదపడ్డాయి. చాలా మంది లబ్ధిదారులు తమ సంస్థలను నిర్వహించడానికి, విస్తరించడానికి తమను తాము తీర్చిదిద్దుకున్నారు. ఎక్కడపడితే అక్కడ అప్పులు చేసి వ్యాపారం చేస్తే ఎక్కడ విఫలమవుతామో అన్న భయాందోళనల స్థానంలో వ్యాపార పరమైన రిస్క్ తీసుకోవడానికి తద్వారా ముందుకు ఎదగడానికి ఈ పథకం తోడ్పడింది. ఈ పథకం తెచ్చిన మార్పులు ఈ విధంగా ఉన్నాయి.

# ఐ ఎస్ ఎస్ ఎఫ్ వరల్డ్ కప్ షూటింగ్‌లో ఈషా సింగ్ కు రజత పతకం

- ఈషా సింగ్ ను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 7:**
అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో జరుగుతున్న అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ISSF) వరల్డ్ కప్ 2025 లో హైదరాబాద్‌కు చెందిన ఈషా సింగ్ 25 మీ. మహిళల పిస్టల్ ఈవెంట్‌లో రజత పతకం సాధించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ISSF ప్రపంచ కప్‌లో ఈషా సింగ్‌కు ఇది మొదటి పతకం కాగా ISSF ప్రపంచ కప్‌లో ఇది దేశానికి మూడవ పతకం. మహిళల షూటింగ్ ఈవెంట్‌లో ఈషా సింగ్ పతకం సాధించి తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్రీడల్లో మహిళలు సత్తా చాటడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఎంఎల్ సీ సత్యం ను అభినందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 7:**
సీపీఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రమాణ స్వీకారం సోమవారం నాడు జరిగింది, ఈ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని నూతన ఎంఎల్ సీ సత్యం కు అభినందనలు తెలియజేశారు, కాగా కాంగ్రెస్ పార్టీ సీపీఐ పార్టీ మధ్య ఒప్పందం లో భాగంగా సిపిఐ పార్టీ నుండి ఎమ్మెల్సీగా ఎంపికైన మునుగోడు కు చెందిన నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపికైన మిర్యాలగూడ కు చెందిన శంకర్ నాయక్ లకు శాసనమండలి ప్రాంగణంలో పూల బొకేలు ఇచ్చి అభినందనలు తెలిపిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర పల్లా వెంకట రెడ్డి,కురిమెద్దే శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు,శ్రీరాములు గౌడ్,పల్లె నర్సింహ, జక్కలి ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

# ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు శుభాకాంక్షలు తెలిపిన బిసి నేతలు పానుగంటి విజయ్ గౌడ్, బూడిద మల్లిఖార్జున్ యాదవ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం, పేదల పెన్నిధి, నీతి నిజాయితీ నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన నిరాడంబర జనహృదయ నేత, మునుగోడు ముద్దుబిడ్డ కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీసీ యువజన, విద్యార్థి సంక్షేమ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ గౌడ్, బూడిద మల్లిఖార్జున్ యాదవ్ లు హైదరాబాద్ లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం లో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు ఎమ్మెల్సీగా ఎన్నిక కావటం మునుగోడు ప్రాంత అభివృద్ధికి మలుపు అని అన్నారు. నెల్లికంటి సత్యం కు పదవి రావడం పట్ల బీసీ లు చాలా సంతోషంగా ఉన్నారు అని తెలిపారు. అన్ని వనరులు ఉండి అభివృద్ధిలో వెనుకబడ్డ మునుగోడు ప్రాంతం నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీగా పదవి బాధ్యతలు స్వీకరించడంతో ప్రగతి బాహుట ఎగురనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరి ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధికి బాటలు వేసే నాయకుడు సత్యం అని అన్నారు.

# ఆదిలాబాద్ లోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సీబీఎస్ఈ కోసం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

- పాల్గొన్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
ఆదిలాబాద్ లోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సీబీఎస్ఈ కోసం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీసరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటన మంత్రి పతకమూరి శ్రీనివాస్, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారు. ముందుగా వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ భూమి పూజ చేశారు. సంస్కరంతో పాటు దేశభక్తిపై



విద్యార్థులకు విలువలను తెలియ జేస్తు కాలనుగుణంగా సరస్వతి శిశుమందిరాల్లో కూడా సీబీఎస్ ఈ సెలబస్ ను ప్రారంభించనున్నట్టు శ్రీసరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటన మంత్రి పతకమూరి శ్రీనివాస్ తెలిపారు.

# యూనివర్సిటీ తప్పిదం...అభ్యర్థులకు శాపం కావొద్దు

- అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని టీజీపీఎస్సీ సరిదిద్దాలి
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
యూనివర్సిటీ తప్పిదం విద్యార్థులకు శాపం కావొద్దని, అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని వెంటనే సరిదిద్దాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్ నాంపల్లి లోని తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఛైర్మన్ కార్యాలయంలో అభ్యర్థులతో కలిసి వినతి పత్రం అందజేశారు అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్టులకు టిజిపిఎస్సీ 2022 డిసెంబర్ 23 న నోటిఫికేషన్ విడుదల చేసిందని, నోటిఫికేషన్ నాటికి బీఈడీ పాస్ అవ్వాలని నిబంధన ఉందన్నారు. నోటిఫికేషన్ తేది కంటే రెండు రోజుల ముందే (21 డిసెంబర్, 2022) నాటికి 11 మంది అభ్యర్థులు బీఈడీ పాస్ అయ్యారని, కానీ ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు మాత్రం డిసెంబర్ 30 న పాస్ అయినట్లు టీజీపీఎస్సీకి తప్పుడు రిపోర్టు ఇచ్చారన్నారు. దాని కారణంగా 1:1 ఫైనల్ లిస్టులో టాప్ ర్యాంకులు సాధించిన దాదాపు 11 మంది అభ్యర్థుల పేర్లు రాలేదని అవేదన వ్యక్తం చేశారు. మెరిట్ సాధించినప్పటికి, ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల తప్పిదం కారణంగా 11 అభ్యర్థులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి తప్పిదాలు చేసే..నిరుద్యోగులకు నమ్మకం కోల్పోయేలా చేశారని, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వరుసగా నోటిఫికేషన్లు వేసి వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో మళ్ళీ తప్పిదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. టిజిపిఎస్సీ చైర్మన్ తక్షణం జోక్యం చేసుకొని, ఫలితాలపై పున: సమీక్ష జరిపి మెరిట్ సాధించిన అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్, చంద్రయ్య, కరుణాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేవ్స్‌లో రోడ్ టు గేమ్ జామ్ లో అగ్ర స్థానంలో నిలిచిన 10 గేమ్‌ల ప్రదర్శన

## పోటీలు నిర్వహించిన గేమ్ డెవలపర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జీడీఏఐ)

## గేమ్ జామ్ మొదటి ఎడిషన్ కు 1650 కళాశాలల నుంచి 5500కు పైగా రిజిస్ట్రేషన్లు

**వెలుతురు 07 ఏప్రిల్ 2025 పిఐబి హైదరాబాద్:**
భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న వరల్డ్ ఆడియో-విజువల్ ఎంటర్‌టైన్మెంట్ సదస్సు (వేవ్స్)లో క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్ మొదటి సీజన్లో భాగంగా నిర్వహించిన రోడ్ టు గేమ్ జామ్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని కేజెన్ సహకారంతో గేమ్ డెవలపర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (జీడీఏఐ) నిర్వహించింది. మొదటి పది స్థానాల్లో నిలిచిన గేమ్‌ల వివరాలను ఏప్రిల్ 12న ప్రకటిస్తారు. 2025, మే 1 నుంచి 5 వరకు ముంబయిలో జరిగే వేవ్స్ కార్యక్రమంలో వీటిని ప్రదర్శిస్తారు. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా ఉన్న 453 నగరాలు, పట్టణాలకు చెందిన 1,650 కళాశాలల నుంచి మొత్తం 5,500 రిజిస్ట్రేషన్లు వచ్చాయి. భారత్ గేమింగ్ రంగంలో యువ ప్రతిభను ప్రోత్సహించే అంశంలో ఈ గేమ్ జామ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తుంది. దేశంలో గేమింగ్ రంగాన్ని అభివృద్ధి చేయాలన్న జీడీఏఐ లక్ష్యానికి అనుగుణంగా ఏఎంఏ, విజ్ఞాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ఈ పోటీల్లో పాల్గొనేవారికి నిపుణులు విలువైన సూచనలు అందించారు. వివిధ దశల వడపోత అనంతరం 175 బృందాలు సమర్పించిన ఆటలను గేమింగ్ రంగంలో నిపుణుల బృందం 10 రోజుల పాటు సమీక్షించింది. వాటి నుంచి ఎంపిక చేసిన 20 ఉత్తమ ఆటలను జాతీయ, అంతర్జాతీయ స్టూడియో ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్యానెల్ ప్రస్తుతం సమీక్షిస్తోంది. "ఎవిరీథింగ్ ఫాల్స్ అపార్ట్", "స్టక్ టుగెదర్", "హ్యాండిల్ విత్ కేర్", "ఇన్విజిబుల్ కనెక్షన్స్", "ది సౌండ్ ఆఫ్ సైలెన్స్" అంశాల్లో తమ సృజనాత్మకతకు, సాంకేతిక నైపుణ్యాలకు జీవం పోయాలని గేమ్ జామ్ పోటీదారులకు సవాలు విసిరింది. తదుపరి దశకు ఎంపికైన 20 బృందాల్లో తుది 10 స్థానాల్లో చోటు దక్కించుకున్న వారిని 2025, ఏప్రిల్ 12న ప్రకటిస్తారు. వారికి వేవ్స్ సదస్సును సందర్శించి తమ ఆటలను గేమింగ్ రంగానికి చెందిన విశిష్ట జ్యూరీ ముందు ప్రదర్శించే అవకాశం లభిస్తుంది. దీనికోసం అయ్యే ఖర్చులను కూడా వారికి చెల్లిస్తారు.



# సంపాదకీయం..

## రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# విఫల విపక్షంగా కాంగ్రెస్ పార్టీ

- ప్రధాన సమస్యలపై కానరాని చిత్తశుద్ధి
- పార్లమెంటులో నిలదీయలేకపోతున్న వైనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్7( వెలుతురు):**

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఎంతసేపు రాజ్యాంగ ప్రతిని పట్టుకుని రాహుల్ మాట్లాడడం తప్ప ప్రధాన సమస్యలపై నిర్మాణాత్మక చర్యలకు పూనుకోవడం లేదు. అలాగే వక్ఫ్ చట్టం లోని మంచి చెడులపై మాట్లాడలేకపోయారు. అందుకే ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా... ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించారు. అందుకే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ప్రధాన సమస్యలను పార్లమెంటులో చర్చించడంలో కాంగ్రెస్ విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జివిస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీకిచెక్ పెట్టకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీకి బలం తక్కువున్నా ఏమీ చేయలేక పోతున్నారు. ప్రతిపక్షాల అనైక్యత అవినీతి కారణంగా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించ వచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుం టున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

- పేరుకే మల్లికార్జున ఖర్గే నాయకత్వం
- వ్యవహారాలన్నీ రాహుల్ కనుసన్నల్లోనే

**న్యూఢిల్లీ,ఏప్రిల్7( వెలుతురు):**



కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోడీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

# బిజెపిది ప్రజావ్యతిరేక విధానం

- వక్ఫ్ చట్టంలో ముస్లిమేతరులకు స్థానం సరికాదు
- ప్రజల మౌళిక వసతులు పట్టించుకోని ప్రభుత్వం
- సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్

**కర్నూలు,ఏప్రిల్7( వెలుతురు):**

దేశంలో రోజురోజుకు ఫాసిజం పెరుగుతోందని సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్ ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టం ఏకపక్షమని అభిప్రాయపడ్డారు. ఇందులో ముస్లిమేతరులను సభ్యులగా చేయాలన్న నిర్ణయం సరికాదని అన్నారు. మార్క్సిజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కేంద్రంలోని బిజెపి మతోన్మాద శక్తుల మనువాద పాలన, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు జాతి సంపదను అప్పచెప్పే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇకపోతే ఉపాధి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వారికి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి నేపథ్యంలో గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు. పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు. మండుటెండలో పనులు చేయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు వాపోయారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ మందులు ఉండడం లేదని వివరించారు. రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి వీరిది. ఎండలున్నప్పటికీ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లాల్సి వస్తోంది. టెంట్లుగానీ, తాగునీటి సౌకర్యంగానీ కల్పించడం లేదు. ఇంటి నుంచే తాగునీటిని పట్టుకెళ్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మందులు కూడా ఇవ్వడం లేదు. పని ప్రదేశాల్లో వారికి రోణ కల్పించాలని గఫూర్ కోరారు.



## పేద ప్రజలకు ఉపయోగకరంగా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం..

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి ఏప్రిల్ 7 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, రూ. 1 కోటి రూపాయల అంచనా వ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం ఎ.ఇ శ్రావణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్, చిల్డ్రన్స్ పార్క్ నిర్మాణ పనులలో భాగంగా ప్రహరీ గోడ, ఫంక్షన్ హాల్ బేస్మెంట్ నిర్మాణాలు పూర్తయ్యాయని అన్నారు. ప్రస్తుతం బేస్మెంట్ కు పిల్లర్లు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తామని తెలిపారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, శ్యాముల్, మహేష్, ఖలీమ్, సుధాకర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయి

- ములుగు హిమగిరి రావు..



**కూకట్ పల్లి ఏప్రిల్ 7 వెలుతురు:**
వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని రామాలయం మాజీ చైర్మన్ ములుగు హిమగిరి రావు అన్నారు. సోమవారం కూకట్ పల్లి ఆటో సెంటర్లో ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హిమగిరిరావు మాట్లాడుతూ వేసవి తాపానికి ఎంతోమంది కార్మికులు బాటసారులు దాహానికి గురవుతారని అందుకోసం చల్లటి నీరు అందించాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి ఆటో కార్మికునికి కాకి బట్టలు అందజేసినట్లు పేర్కొన్నారు. సాటి మానవులను ఆదరించాలని సదుద్దేశంతో తాము ప్రతి సంవత్సరము కొన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీరాముడి సామ్రాజ్య పట్టాభిషేకంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...



**కూకట్ పల్లి ఏప్రిల్ 7 వెలుతురు:**
కల్యాణ రామచంద్రుడి పట్టాభిషిక్తుడయ్యాడు. శ్రీరామనవమి రోజున కల్యాణం నిర్వహించడం, ఆమరుసటి రోజున పట్టాభిషేకం జరపడం ఆనవాయితీ. సోమవారం కూకట్ గ్రామంలో గల పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించారు. భక్తులు పావన నామ.. పట్టాభిరామ' అంటూ కీర్తిస్తుండగా.. వేదపండితులు ఆ రామయ్యకు స్వర్ణకిరీటధారణ చేసి.. సంప్రదాయబద్ధంగా పట్టాభిషేక వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సతీమణి మాధవరం లక్ష్మీబాయి, చైర్మన్ తులసిరావు దంపతులు, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు లు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవంకు సహకరించిన వారికి దేవాలయ కమిటి ధన్యవాదాలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 7 :**
పట్టణ పరిధిలో సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సోమవారం రోజున సీతారామ లక్ష్మణ హనుమంతుల ఉత్సవమూర్తుల చక్రస్నానంతో ఉత్సవ పరిసమాప్తి జరిగింది అని ఈ కార్యక్రమం వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ మంత్రోచ్చారణల మధ్య దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మరియు ధర్మకర్తలు, కంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడానికి ధన వస్తు రూపేన సహకరించిన దాతలు అందరికీ శ్రీ సీతారాముల ఆశీస్సులు ఉండాలని వారి కోరుకున్న కోరికలను నెరవేర్చాలని ఆ సీతారామచంద్రస్వామిని ప్రార్థిస్తూ దేవాలయ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నము .

# తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు

## - మంత్రి పొన్నం

**సామాజిక న్యాయం, సాధికారత పై కేంద్ర సామాజిక న్యాయ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్ లో రెండు రోజుల చింతన్ శివిర్ కార్యక్రమం**

**పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క**





(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 7:**
తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వనా రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పై ప్రసంగించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,తెలంగాణ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో సామాజిక రుగ్మతలను తొలగించడానికి దేశానికి దిక్సూచిగా కుల గణన చేశామని మంత్రి తెలిపారు. దీనిని బీసీ కమిషన్ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో పారదర్శకంగా చేసిందని వెల్లడించారు.కుల గణన సర్వే లో తెలంగాణ లో బీసీ లు 56 శాతం ఉన్నారని వారికి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.బీసీ లకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి శాసన సభ , శాసన మండలి లో బిల్లు చట్టం చేసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని తెలంగాణ సామాజికంగా సమానత్వం సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంపుకు మద్దతు తెలపాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్,యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ,యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ లను ప్రభుత్వం స్థాపించిందని విద్యకు ప్రజా పాలన ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మంత్రి పొన్నం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సంవత్సర కాలంలో 69 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని మంత్రి తెలిపారు. నిరుద్యోగయువతకుబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి తెలంగాణ ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్నీ ప్రారంభించిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు. మొదటి ఏడాది 6 వేల కోట్లతో 4 లక్షల మందికి ఆర్థిక వృద్ధి సాధించడానికి 50 వేల నుండి 4 లక్షల వరకు ఆర్థిక సహాయం చేసి వారికి జీవనోపాధి కల్పిస్తుందని తెలిపారు. తెలంగాణ లో వివిధ కార్పొరేషన్ ల ద్వారా చాలా అద్భుతమైన పథకాలు కొనసాగుతున్నాయని పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేయడానికి కళ్యాణ లక్ష్మి, విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ , గీతా కార్మికుల రక్షణకు సేఫ్టీ కిట్స్ , బీసీ స్టడీ సర్కిల్ ల ద్వారా నిరుద్యోగ విద్యార్థులకు గ్రూప్స్ , బ్యాంక్ , డీఎస్సీ శిక్షణ ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు రైతులకు పెద్ద పీఠ వేస్తుందన్నారు. మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలు ప్రారంభించిందన్నారు.రైతులకు 2 లక్షల వరకు రైతు రుణమాఫీ ,సన్న వడ్ల కు 500 బోనస్ ,పంట నష్టపరిహారం , రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,,సన్న బియ్యం పంపిణీ,మహా లక్ష్మి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ తదితర సంక్షేమ పథకాలు అందించడంతో పాటు పెట్టుబడు లకు రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ముఖ్యంగా తమది ప్రజా పాలన ప్రభుత్వం లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పై అభివృద్ధి పై ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా మారుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పై వివిధ రాష్ట్రాల మంత్రులు అభినందించారు. అలాగే ఈ చింతన్ శివిర్ కార్య క్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడారు, ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న "సామాజిక న్యాయం సాధికారత సదస్సు"లో ఆమె ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రం లో అణగారిన, వెనుకబడిన వర్గాల సాధికారతపై మంత్రి సీతక్క వేదికను ఉద్దేశించి ప్రసంగము.సమసమాజ్ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా అవసరమనీ మంత్రి సీతక్క పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల ఆయా రాష్ట్రాల మంత్రులు , ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు,

## ఆకట్టుకున్న లవకుశ నాటకం...



**కూకట్ పల్లి ఏప్రిల్ 7 వెలుతురు:**
శ్రీరామనవమి సందర్భంగా ఆల్విన్ కాలనీ ఈస్ట్ సాయి నగర్ లో శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో నిర్వహించిన లవకుశ నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నాటకాల ప్రదర్శనలో భాగంగా ప్రదర్శించిన లవకుశ నాటకం ఆహుతులను, కళాభిమానులను కట్టిపడేసింది. శ్రీరాముడు, సీతా, లవకుశలు ఇతర పాత్రల్లో ప్రత్యక్షంగా ప్రదర్శించిన కొన్ని ఘట్టాలు నేటి సినిమాలకు ఏ మాత్రం తీసిపోకుండా ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేశాయి. వివిధ పాత్రల్లో కళాకారుల డైలాగులు, బృందగానాలు, వేషధారణ, లైటింగ్ ఎఫెక్ట్స్, అభినయాని కి లయబద్దమైన గీతం, సంభాషణలు పలికిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. లవకుశ నాటకాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అర్థరాత్రి వరకు ఎంతో భక్తి శ్రద్ధలతో తిలకించారు. ఈ సందర్భంగా లవకుశలకు, రాముడు సీత, లక్ష్మణుడు, ఆంజనేయుడు, విభీషణుడు, పాత్రధారులకు సురభి రమేష్ రావు ఘనంగా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు యన్. కపిల్ రాజు, సుధాకర్ రెడ్డి, ప్రకాష్, సత్య వర్ధన్ రావు, కుమార్, సుబ్బారెడ్డి, సుభాష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రమేష్, సతీష్, కాలనీవాసులు, దేవస్థాన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొని లవకుశల నాటకాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అంతరించిపోతున్న కళాకారుల గుర్తించి దర్శకత్వం వహించిన ఉమ్మడి భద్రాచారి, కట్ట శ్రీనివాస్ రావు లకు ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.



## చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ

- **బీసీ ఉద్యమంలో నవశకం మన ఆలోచన సాధన సమితి**
- **బీసీల రాజ్యాధికారమే లక్ష్యం**





**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 7 :**
మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు (MASS) అధ్యక్షతన 15-04-2025, మంగళవారం సాయంత్రం 4 గంటలకు, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే ఆవిర్భావ సభ ఉన్నందున, వ్యవస్థాపక సభ్యులు గోద మల్లికార్జున్ గౌడ్ నేతృత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నాయకులు రమనగోని శంకర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున మన ఆలోచన సాధన సమితి (MASS) వాల్ పోస్టర్స్, స్టిక్కర్స్ మరియు కరపత్రాలు, ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీ లు, రాజకీయంగా, ఆర్థికంగా, మరియు అన్ని రంగాలలో వెనుకకు నెట్టివేయడం జరిగింది అని, రాష్ట్రంలో సగభాగమైన కుల వృత్తుల మీద ఆధారపడిన బీసీ కులాలు, ఉనికి ప్రశ్నార్థకమైన భవిష్యత వెరిసి, మన ఆలోచన రూపంలో తెలంగాణ సమాజం ముందుకు వస్తుంది అని, సగటు మనిషి ప్రయాణం ఒక్క అడుగుతో మొదలవుతుంది అదే ఏప్రిల్ 15 హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అడుగులో అడుగు వేసి మన ఆలోచన సాధన సమితి చైతన్యంతో బీసీ ఉద్యమంలో నవశకాన్ని ఆవిష్కరించుకుందాం అనీ తెలంగాణ సమాజం ముందుకు రావాలని తెలిపారు.

ఈ యొక్క కార్యక్రమంలో మన ఆలోచన వ్యవస్థాపక సభ్యులు గోద మల్లికార్జున్ గౌడ్, వడ్డేపల్లి దశరథ సాగర్, దుడుకు గోవర్ధన్ నేత, గట్టు మొగులయ్య, తెలంగాణ యాదవ సంఘం వైస్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాస్ యాదవ్, జెల్ల రమేష్, ఉష్కాగుల నాగరాజు గౌడ్, గోద పెద్ద లింగస్వామి గౌడ్, జిట్టా జనార్దన్ యాదవ్, మునుకుంట్ల శివ గౌడ్, రావుల శంకర్ రజక, రావుల మల్లేష్ రజక మరియు బీసీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొనడం జరిగింది...

## భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 7**
మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేట పట్టణ కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య మాట్లాడుతూ 45 సంవత్సరాలలో, పార్టీ రెండు స్థానాలతో, తన ప్రస్తానాన్ని మొదలుపెట్టి కేంద్రంలో మూడు పర్యాయాలు వరుస గా విజయం సాధిస్తూ ఎన్నో విజయాలు సాధించుకుంటూ భారతదేశాన్ని అత్యున్న త స్థానాలకు చేరుస్తూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల దశ దిశల వ్యాప్తి చేస్తూ, పాలన కొనసాగిస్తుంది. అని కొని ఆడడం జరిగింది. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఎన్నో సంచలన విజయాలను, అందుకుంటూ పలు రాష్ట్రాలలో విజయం సాధిస్తూ, దేశ అభివృద్ధిలో భారతీయ జనతా పార్టీ ప్రధాన భూమిక పోషిస్తుంది. అని చెప్పడం జరిగింది. రాబోయే స్థానిక ఎలక్షన్లలో మరియు శాసనసభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అత్యధిక స్థానాలు సాధించి తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేయబోతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య, బిజెపి సీనియర్ నాయకులు మామిడి పద్మా రెడ్డి, దంతూరి సత్తయ్య ,గోపగోని ధర్మరాజు, బాషాకారుల నరేందర్ రెడ్డి, మద్దెలపూరి ఐలయ్య, బట్టి రమేష్, మల్లికార్జున చారి, బెజ్జంకి శివకుమార్, మంద యాదగిరి, బొడిగ వెంకట్, రాపోలు నరేష్, పొట్ట బత్తుల వెంకటేష్, పెండెం శ్రీను, గంజి శీను, మధు, రాపోలు రమేష్, రేపాక లింగస్వామి, సింగ్ శంకర్ రెడ్డి, బోయపల్లి ప్రవీణ్, బైరగోని సురేష్, బైరగోని రమేష్, చిన్నపాక స్వామి, ముగ్గు నరసింహ, గురజాల నవీన్ రెడ్డి ,సూర్య శేఖర్, కు కైరంకొండ సంతోష్, బాత్క సైదులు, ఎర్ర కిరణ్, మేకల నర్సింగరావు, మేడి మధు, మేడి పురుషోత్తం, బొడ్డుపల్లి సైదులు, దవనూరు అజయ్, శ్యాంసుందర్, మామిడి అంజిరెడ్డి, ఎన్నం రాజు, చెరుకుపల్లి శ్రీకాంత్, వంగాల స్వామి, కిల్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహాశీల్దార్ కి స్వాగతం తెలిపిన ఐ.ఎన్. టి.యు.సి మండల అధ్యక్షులు

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 07:**
సమస్థాన్ నారాయణపూర్ మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం.ఆర్.ఓ శ్రీనివాస్ రెడ్డి కి ఐ.ఎన్. టి.యు.సి మండల అధ్యక్షులు దౌల గణేష్ స్వాగత శుభకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.మండల ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలి కోరారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూలమోని శంకర్.ఐ.ఎన్. టి.యు.సి నారాయణపూరం గ్రామశాఖ అధ్యక్షులు దుర్గం గాలయ్య, ఐ.ఎన్. టి.యు.సి కంకణాలగూడెం గ్రామశాఖ అధ్యక్షులు సిరిపంగి ధశరథ పాల్గొన్నారు.



# రేపు జరిగే రజక వృత్తిదారుల మండల స్థాయి సదస్సును జయప్రదం చేయండి

- జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 7**



మండలంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై, రేపు ఏప్రిల్ 8వ తేదీన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ పిలుపునిచ్చారు. రామన్నపేట మండల కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు అయినా కూడా రజకులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అనేక బీసీ కమిషన్ల రిపోర్టు తెలియజేసిన కూడా పాలకవర్గాలు రజకుల అభివృద్ధిని పక్కన పెడుతూ మాటలతో మోసగిస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి ఆధారంగా బ్రతికే కుటుంబాలు అనేకంగా ఉన్నాయని వారిపైన కులాసామాజిక దాడులు దౌర్జన్యాలు మహిళలపై లైంగిక వేధింపులు అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు .రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలని పోరాడుతున్న పాలక ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో రజక వృత్తిదారులకు తగిన నిధులు కేటాయించలేదన్నారు .బిసి కార్పొరేషన్ కు కూడా తగిన నిధులు కేటాయించకపోవడంతో రజక యువతకు కార్పొరేషన్ రుణాలు అందని ద్రాక్షలా మారిందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన రజకుల వృత్తి నిర్వహణ ప్రతి జిల్లాకు 10కోట్ల రూపాయల నిధులు అదేవిధంగా ప్రతి వృత్తిదారుడికి 10 లక్షల రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ పథకం తదితరుల హామీ హామీలు అమలు చేయడం కోసం పలు సమస్యలపై రేపు,ఏప్రిల్ 8వ తేదీన జరిగే మండల స్థాయిసదస్సుకు రజక వృత్తిదారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి లింగయ్య, వడ్లకొండ రమేష్, కొండూరు శంకర్ ,పొన్నఉప్పలయ్య, మండల నాయకులు నడిగోటి రమేషు, దామెర నరసింహ, నాంపల్లి బిక్షపతి, అక్కనపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, వెలుతురు న్యూస్ , ( ఏప్రిల్ 7 )**

మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని , వారి అభ్యున్నతి కోసం మరింతగా కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని రామాజీపేట గ్రామ చెరువులో పట్టిన చేపలను ఫిషరీస్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా జానకిరాములు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సోమవారం ఆయన నివాసంలో అందజేసి మత్స్యకారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లోని చెరువులను అన్నింటిని గోదావరి జలాలతో నింపామని అందుకే చేపలు భారీ ఎత్తున పెరిగి మత్స్యకారులకు మంచి లాభాలు తెచ్చిపెడుతున్నాయని అన్నారు. చెరువులు నింపిన తరువాత ఫిషరీస్ సొసైటీ ఆధ్వర్యంలో చేప పిల్లలను చెరువులో వదిలిపెట్టామని అన్నారు . నిండుగా నిండిన చెరువుల నీళ్లలో చేప పిల్లలు త్వరితగతిన పెద్ద ఎత్తున పేరిగాయని అన్నారు. దీంతో మత్స్యకారుల కు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు . గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి చెరువును గోదావరి జలాలతో నింపిన ఘనత తమకే దక్కుతుందని అన్నారు . ఈ సందర్భంగా ఫిషరీస్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా జానకిరాములు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితో చెరువులన్నింటిని గోదావరి జలాలతో నింపి చేప పిల్లలను వదలడం ద్వారా మత్స్య సంపద పెద్ద ఎత్తున పెరిగిందని, దీంతో మత్స్యకారుల కళ్ళల్లో ఆనందం నిండిందని అన్నారు. అదేవిధంగా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఆయన ఆధ్వర్యంలో చెరువులన్నింటిలో చేప పిల్లలను వదలడానికి ఆయన తమకు ఎంతగానో సహకరించారని అన్నారు. ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మత్స్యకారులకు ఎంతగానో మేలు జరిగిందని అన్నారు వారు చేసిన కృషి , అందించిన సహకారం మత్స్యకారులం ఎన్నటికీ మర్చిపోలేము అని అన్నారు. ఈ విధంగా వారు మున్ముందు కూడా మత్స్యకారులకు అండగా ఉంటూ అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు మత్స్యకారుల అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు ఆలేరు నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా భారీగా పెరిగిన చేపలను ఫిషరీస్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా జానకి రాములు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ చామల ధర్మరాజు రామాజీపేట గ్రామ చైర్మన్ తునికి ఆంజనేయులు కార్యదర్శి తునికి గణేష్ నాయకులు గడ్డం అమరేందర్ గడ్డం దేవేందర్ తునికి శంకరయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం శుభపరిణామం

- కలెక్టర్ రాహుల్ రాజ్







**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 7:**

సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు గ్రామానికి చెందిన పంచాయతీ సఫాయి కార్మికుడు దుర్గా దాసు ఇంట్లో అధికారులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు. దుర్గా దాసు కుటుంబీకులతో మాట్లాడుతూ వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి సన్న బియ్యం ప్రయోజనాలపై ఆరా తీశారు. సన్న బియ్యం పథకం ద్వారా తాము రుచికరమైన భోజనం తినగలుగుతున్నామని వారు కలెక్టర్కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 520 రేషన్ షాపుల పరిధిలో ఏడు లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు గతంలో దొడ్డు బియ్యంతో ఇబ్బందులు ఎదురయ్యాయని, నాణ్యత లేక రీసైక్లింగ్ చేయాల్సి వచ్చేదన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తహసిల్దార్ గఫర్మియా, ఎంపీడీవో రఫీకున్నిస, ఎంపీ ఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగుల పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్సై మహమ్మద్ గౌస్




**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 7:**

ఐపీఎల్ క్రికెట్ పోటీలు జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ కు పాల్పడితే చర్యలు తప్పవని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ అన్నారు. మండల పరిధిలోని పైతర గ్రామంలో సోమవారం ఎస్ఐ సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ గేమ్ లకు, బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. తెలియని వారితో బ్యాంకు సమాచారం, వ్యక్తిగత సమాచారాన్ని తెలియపరచవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# తల్లి ఆశీస్సులతో అందరూ సుఖంగా వర్ధిల్లాలి

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం, వెలుతురుని ఏప్రిల్ 7:**

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కోరారు. మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయ మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రావడం అదృష్టం అని, తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ మంజులా కాశీనాథ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# చంద్రమౌళీశ్వరుడికి మహాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 07 .**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలోని చంద్రమౌళీశ్వరుడికి సోమవారం ప్రత్యేక అభిషేక, మహా హారతి కార్యక్రమం చేపట్టారు. ఉదయం నుండే భక్తులు భక్త మార్కండేయుడి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ప్రత్యేకంగా మహిళలు చంద్రమౌళీశ్వర స్వామికి పురోహితులు కృష్ణస్వామి ఆధ్వర్యంలో పుష్పార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు గోస్కె రూప శ్రీనివాస్,ఉద్గిరి సావిత్రి భాస్కర్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే




**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 7:**

టిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు సంతోష్ రావు సోదరుణ్ కుమార్తె సాన్విక పుట్టినరోజు వేడుకలు సోమవారం ఏడుపాయలలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారుని ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మేఘమాల సంతోష్, మంజులా కాశీనాథ్, పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్తా, కరెంటు రాజా గౌడ్, చిన్న రాములు, చిట్యాల యాదయ్య, సిద్ధిరాములు, కాంతారావు, గుంజరి ప్రవీణ్, రాజు, సోమ నర్సింలు, రవితేజ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

- కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గాజ బోయిన అశోక్




**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 7:**

కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చిన్న ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజబోయిన అశోక్, మండల పార్టీ కోశాధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన కడల కుమార్ ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై చికిత్స పొందుతున్నాడు. బాధితునికి మెరుగైన వైద్య సహాయం నిమిత్తం సీఎం సహాయనిధి నుండి రూ. 60000/- చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజబోయిన అశోక్, మండల కోశాధికారి చందాపురం మధుసూదన్ రెడ్డి, వడ్ల లక్ష్మిపతి, నాగోని శేఖర్, మోర శేఖర్, నాయికోటి రమేష్, పుల్లబోయిన నగేష్, అల్లిపురం యాదగిరి, వెంకటాపురం నర్సింలు, పుల్లబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్



వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 07 . సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం మార్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మరియు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుఱ్ఱపు మచ్చేందర్ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి, గుఱ్ఱపు జ్ఞానేశ్వర్, హనుమాన్లు సేట్, శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్ గౌడ్, కారేగామ నాగిరెడ్డి, గుఱ్ఱపు నర్సింలు,సుధాకర్,గ్రామ పెద్దలు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను విజయవంతం చేశారు.



# శ్రీ కేతకీ సంగమేశ్వర దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం

- పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండల కేంద్రంలోగల శ్రీ కేతకీ సంగమేశ్వర దేవస్థానం ఆలయంలో సోమవారం శ్రీ సంగమేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికీ పాలాభిషేకం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలక మండలి చైర్మన్ అప్పగారి శేఖర్ పాటిల్, కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా చైర్మన్, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఝరాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, సత్వార్ సోసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, జిల్లా యూత్ మాజీ అధ్యక్షుడు ఉదయ్ శంకర్ పాటిల్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, బి.మల్లికార్జున్, ఝరాసంఘం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయం ఈవో మరియు అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ మిలాప్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం

- పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్...
- మాజీ మంత్రిజహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్..



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో మాజీ పిఎసిఎస్ చైర్మెన్ సయ్యద్ రియాజ్ ఏర్పాటు చేసిన ఈద్ మిలాఫ్ విందు లో జహీరాబాద్ ఎంపీ. సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈద్ మిలాప్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఒక చోట, ప్రేమగా అన్నదమ్ముకలవడం ఎంతో సంతోషాన్నిస్తుందని అన్నారు. భగవంతుడు ఎల్లా వేళలలా ప్రజలందరికీ మంచి ఆయుఆరోగ్యాలతో చల్లగా చూడాలని ప్రాదించడం జరిగింది. ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, మొగుడంపల్లి మండల అధ్యక్షులు మాక్సూద్, భాస్కర్ రెడ్డి, మాజీ ఇండస్ట్రియల్ చైర్మెన్ తన్వీర్, డీసీసీ ఉపధ్యక్షుడు ముల్తానీ, ఏఎంసీ డైరెక్టర్ అశోక్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ షాకిర్, మాజీ ఎంపిటిసిలు అశోక్, మహమ్మద్ సమి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారం గ్రామంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు వెలుతురు ఏప్రిల్ 07:**
పటాన్ చెరు మండలం పాశమైలారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి, మరియు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయన్నారు.

# భారతమాతను గౌరవించే వారికి ఆర్ఎస్‌లోస్ చోటు

- వారణాసిలో మోహన్ భగవత్ స్పష్టం

**వారణాసి,ఏప్రిల్ 7( వెలుతురు):**
మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు వారసులుగా భావించే వారికి తప్ప, ఆర్ఎస్ఎస్ సంస్థలోకి అందరికి తలుపులు తెరిచి ఉన్నాయని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ సంస్థలోకి ప్రవేశం గురించి మాట్లాడుతూ..మతం, కులం, వర్గం వంటి వాటిని బట్టి ఆరాధన పద్ధతులు మారుతుంటాయి, కానీ సంస్కృతి ఒక్కటే అని, భారతీయులందరికి సంఘ్‌లోకి స్వాగతం అని అన్నారు. వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఒక స్వచ్ఛంద సేవకుడు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు.ముస్లింలను శాఖలోకి తీసుకుంటారా..? అని ప్రశ్నించిన సమయంలో, దానికి సమాధానంగా భగవత్ మాట్లాడుతూ.. భారత్ మాతాకీ జై అని చెప్పే, కాషాయ జెండాను గౌరవంగా చూసే వారిందరు ఆర్ఎస్ఎస్‌లోకి రావచ్చని అన్నారు. ఆరాధించే పద్ధతి ఆధారంగా సంఘ్ భావజాలం ఎలాంటి వివక్ష చూపించదని ఆయన అన్నారు.

# శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఎ. చంద్రశేఖర్

- పాటిల్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎంపీ. సురేష్ కుమార్ షెట్కార్..
- మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఎ చంద్రశేఖర్...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం



మండల కేంద్రంలో నెలకొన్న శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయ నూతన కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ. సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొని చైర్మన్, కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా అండగ ఉండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథయాల చైర్మన్ అంజయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ సునీతా పాటిల్, జహీరాబాద్ నియోజకవర్గ మండలాల అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామలింగారెడ్డి, కండేం నర్సిలు, మాక్సూద్, నర్సాసింహ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్, మాజీ ఎంపిపి దేవదాస్, మాజీ ఎంపిటిసిలు అశోక్, శంకర్ పాటిల్, మాజీ వైస్ ఎంపిపి షాకిర్, కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి రాములు, యువజన జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ యువజన జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తథిదరులు పాల్గొన్నారు.

# రంజోల్ లో గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమం

- రైతుల నుండి సాగు మెలుకువలు నేర్చుకున్నాం : కళాశాల విద్యార్థులు



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం రంజోలే గ్రామంలో సోమవారం శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థుల చేత భాగస్వామ్య గ్రామీణ అనుభవ (పీ ఆర్ ఏ)నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. అనంతరం శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ...తమ గ్రామీణ ఉద్యాన పని అనుభవ కార్యక్రమం లో భాగంగా గత నెల రోజుల నుండి రైతుల పొలాల వద్ద కు వెళ్లి తాము సాగు మెలుకువలు నేర్చుకున్నామని అన్నారు. అందులో భాగంగానే ఈ రోజు గ్రామం రూపు రేఖలు వివిధ రంగులను ఉపయోగించి ముగ్గు చిత్రించి ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, మందిరాలు, చర్చ్, మజీద్ మొదలగు వాటిని గుర్తించి అదే విధంగా కాల పట్టిక ద్వారా ఏయే సౌకర్యాలు ఎప్పుడూ అందుబాటులోకి వచ్చాయి అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామంలో గల ఎర్ర మట్టి నెలల్లో సాగు చేసే పంటలు నల్ల రేగడి నేలల్లో సాగు చేసి పంటలు అదే విధంగా ఇక్కడ పాడు మట్టి నేలలు కూడా ఉన్నాయని అక్కడ సాగు చేసే పంటలు వ్యవసాయ కూలీల నిష్పత్తి జనాభా సౌకర్యాల కల్పన వంటి అంశాలను తెలుసుకొన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో రైతులు బాబు, సుధీర్ రెడ్డి, ఖలీల్, చంద్రాస్, రాములు, వసీం, రంజిత్, చంద్రశేఖర్, ఎసప్ప, రామచందర్, విద్యార్థినులు కాత్యాయని మహాలక్ష్మి, వర్ష, మేఘన, సంధ్య, యామిని, యశస్విని, మాధురి, రవీనా, జ్యోతి, నవ్య, ప్రియాంక, రేచల్, సాయి లేఖన, సభిహా, స్నేహ, వర్షిత, స్వప్న, శ్రీజ, తనయ, సంస్కృతి, ఫిలోమిన, మానస, శిరీష తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రమాణ స్వీకారం

- పాల్గొన్న మాజీ ఎంపీ బి బి పాటిల్...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**
ఇటీవల తెలంగాణలో జరిగిన రెండు టీచర్స్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సి మల్క కొమురయ్య లు ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త ఎమ్మెల్సీలతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ బిబి పాటిల్, గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, బీజేపీ జహీరాబాద్ టౌన్ 2 అధ్యక్షులు రమేష్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, మల్లేష్ లు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసానికి వీరి గెలుపే నిదర్శనమని పేర్కొన్నారు.

# మద్యం అమ్మకాల జోరు

- భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం

**హైదరాబాద్,ఏప్రిల్ 7( వెలుతురు):**
తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో అబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో శాఖకు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు-సరపరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సెల్స్ పెరిగాయి. గతంతో పోలిస్తే ప్రతి సంవత్సరంలాగ తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటి




(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో ఏప్రిల్ 7:**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంను సోమవారం నాడు హైదరాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, మానసిక ఒత్తిళ్లు దరిచేరకుండా వాకింగ్, ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలని హైదరాబాద్ జిల్లా డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటి కోరారు. ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన అలవాట్లు అనుసరించి మానసిక ఒత్తులు లేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహించడానికి వాకింగ్, యోగ,




నిత్యజీవితంలో అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నినాదం ఆరోగ్యకరమైన ఆరంభాలు ఆశాజనకభవితవ్యాలు. ప్రజా ఆరోగ్యానికి మూల స్తంభం తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం అత్యంత అవసరం. ఒక శిశువు చక్కటి ఆరోగ్యంతో పుట్టి పెరగడం అనేది ఆయుష్కాలం మొత్తానికి బలమైన పునాది. తల్లుల ఆరోగ్య సంరక్షణ, పోషణ, మరియు శిశువు వైద్యం అత్యంత ప్రాముఖ్యమైనదని డాక్టర్ వెంకటి తెలిపారు, అన్ని సమాజాలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండి ముఖ్యంగా మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి మనమందరము నాణ్యమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా డాక్టర్ వెంకటి సిబ్బందిని కోరారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ పై సిబ్బంది, వైద్యులు దృష్టి పెట్టి సర్వే చేసి. సకాలంలో రోగులను గుర్తించి చికిత్స అందించి నాని కమ్యూనికేప్ డిసీస్ ను నియంత్రణకు తోడ్పడాలని ఈ సందర్భంగా డాక్టర్ వెంకటి కోరారు మన ఆరోగ్యం మన సంపద. అందరితో కలిసి, అందరికీ ఆరోగ్యం అందించడమే మన లక్ష్యం కావాలని ఆయన కోరారు. మాతా శిశు మరణాలను నివారించేందుకు, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు బహుముఖ విధానం అవసరమని తెలియజేశారు, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. అందుబాటులో అందరికి ఆరోగ్య కేంద్రాలు, సేవలు ఉండడం వల్ల తల్లి బిడ్డకు ఏ సమస్య వచ్చినా ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండడం వల్ల మాతృ మరణాలు శిశు మరణాలు తగ్గించి సుఖవంతమైన ప్రసవం జరగడానికి తల్లి బిడ్డ ఆరోగ్యం ఉండడానికి తోడ్పాటు జరుగుతుంది, నాణ్యమైన ప్రసవ పూర్వ సేవలు అందించడం వల్ల మరణాలను గణనీయంగా తగ్గించవచ్చు అని డాక్టర్ వెంకటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సాయిబాబా, డాక్టర్ ఆశ్రిత రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, అంజయ్య, నరసింహ, వైద్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనులను చేపట్టాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య

**హిమాయత్ నగర్ వెలుతురు న్యూస్ ఏప్రిల్ 07:**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర కౌన్సిల్ సమావేశం హిమాయత్ నగర్ రాజ్ బాదూర్ గౌర్ హాల్ లో రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి అతిథిగా విచ్చేసినటువంటి జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట రాములు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత రోజురోజుకు నిదులకోత విధిస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్య పరుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పనులు జరిగే దగ్గర వసతులు కల్పించకుండా ఎర్రటి ఎండలో కూలీలు పనిచేస్తుంటే వారికి సరిపడా కూలి కూడా రావడం లేదని గిట్టుబాటు కానీ కూలితో వాళ్ళు ఎలా పనిచేయాలి ఏమితిని బతకాల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వమే సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు ఉపాది హామీ పనికి రెండు లక్షల 67 కోట్ల రూపాయల కేటాయించి 200 రోజులు పనులు కల్పించి రోజు కూలీ 700 ఇవ్వాలని పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేసి కూలీల అకౌంట్లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర అధ్యక్షుడు




కలకొండ కాంతయ్య మాట్లాడుతూ జూన్ చివరి నాటికి గ్రామాలు మండలాలు జిల్లాల మాసభలు జరుపుకొని రాష్ట్ర మహాసభ జూలై నెలలో జరపాలని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరు గారంటీలని చెప్పి కొన్ని మాత్రమే అమలుపరిచి మిగితాయి అమలు పరచడంలో నిర్లక్ష్య వైకరితొ ఉందని ఆయన మండిపడ్డారు పెన్షన్ విషయంలో వృద్ధులకు 4000 వికలాంగుల ఆరువేయులని హామీ ఇచ్చి నేటికీ అది అమలు పరచకుండా దాటవేశ ధోరణిలో వ్యవహరిస్తుందని ఇలా అయితే మీది సంక్షేమ ప్రభుత్వాన్ని ఎలా అనుకోవాలో ప్రభుత్వమే సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు వెంటనే పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు పరచాలని లేని ఎడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్వరగా సంఘ సభ్యత్వం పూర్తి చేసి గ్రామాల మండలం జిల్లాసభలు రాష్ట్ర మహాసభలు జూన్ చివరి నాటికి జరపాలని ఆయన కౌన్సిల్ సభ్యులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు బుద్ధుడు జంగయ్య వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబు తాజుద్దీన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె అంజయ్య బొలుగురి నరసింహ తోటపల్లి శంకర్ మహాలక్ష్మి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని దహైదరాబాద్ నంది నగర్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది మీ నాగరాజు బోయపల్లి MA B.ED (LLM)BRSV ఉస్మానియా యూనివర్సిటీ

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 07:**

# శాసన మండలిలో నూతన సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

- **అద్దంకి,శంకర్ నాయక్, విజయ శాంతి,సత్యం లతో ప్రమాణ స్వీకారం చేయించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**
- **ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన మంత్రులు - ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ఎంపీలు తదితరులు**









**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 7:**
ఇటీవల జరిగిన శాసన సభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాసన మండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం ,ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంకు రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,శ్రీధర్ బాబు ,ఉత్తమ్ కుమార్ రెడ్డి,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు కలిసి హాజరవడం జరిగింది ,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణం చేసి ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ ,అద్దంకి దయాకర్ , విజయశాంతి మరియు నెల్లికంటి సత్యం లకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ,ఇతరులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎల్ బి నగర్‌లో రూ.110 కోట్లతో అభివృద్ధి పనులు

- మంత్రి శ్రీధర్ బాబు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 7:**
ఎల్ బి నగర్ నియోజక వర్గంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు, అయితే ఎల్ బి నగర్ అభివృద్ధికి నిధులు కేటాయించడం కోసం నిత్యం కృషి చేసుతున్న మధు యాష్కీ గౌడ్ ను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు, ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ.110 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై ప్రారంభించారు , ఈ నేపథ్యంలో మంత్రి తో కలిసి ఆయా కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ , ఎంఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు . అనంతరం హస్తినాపురం భీమా నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సభలో పాల్గొని మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించడం జరిగింది. శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , డిసిసి అధ్యక్షులు, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి , కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , బానోతు సుజాత నాయక్ , నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు, మహిళా కాంగ్రెస్ , సేవాదళ్ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విభాగాల ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

## యువత పట్ల సమ్మి గౌడ్ సహాయ సహకారాలు ఆదర్శనీయం

## - డివైఎఫ్ఐ యువజన సంఘం



**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 07:**
కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో సోమవారం డి వై ఎఫ్ ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ను సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు సోపానాలని ఆరోగ్యవంతమైన శరీరంలోనే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని పలికారు. అంతేకాదు క్రీడలతోనే ఉజ్వలమైన భవిష్యత్ ను పొందుతారని అన్నారు. క్రీడల వల్ల మానసికంగా ఉల్లాసంగా ఉండడమే కాకుండా మానసిక శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చని, అదేవిధంగా డివైఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘం వారు మాట్లాడుతూ క్రీడలు నిర్వహించాలని ఆలోచనతో సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ వద్దకు వెళ్లి విషయం తెలిపిన వెంటనే వారు సానుకూలంగా స్పందించి యువత చెడు దారి పట్టుతున్న ఈ రోజుల్లో మీలో ఇలాంటి ఆలోచనలు రావడం గర్వించదగ్గ విషయమని మీరు ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా చేస్తున్న మీ కార్యక్రమాలకు నేను ఎల్లవేళలా









అండగా ఉంటానని మాకు భరోసా కల్పించి మమ్మల్ని ముందుకు నడిచేలా ప్రోత్సహించి ప్రథమ బహుమతిగా రూ.10,116 లు అందజేస్తూ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అండగా ఉంటానని భరోసా కల్పించి మా ఆహ్వానం మేరకు విచ్చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిగా డి.ఈ విజయ్ రూ. 5,015 రూపాయలను అందిస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్, కొండేటి కళాధర్, గొడిషాల వెంకన్న, రాచర్ల రాములు, గొర్రె వెంకన్న గౌడ్, కాలేరు వెంకన్న, కందుకూరి దాస్, తీగల సునీత, మేన్పు పద్మ, వల్లాల రాజేందర్, వల్లాల శ్రవణ్, అనిల్, శాల్వా సుమన్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పటాన్‌చెరులో ఆత్మ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కాట దంపతులు

**పటాన్‌చెరు వెలుతురు ఏప్రిల్ 07:**
పటాన్‌చెరు డివిజన్ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ నూతన చైర్మన్ మరియు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజిఐఐసి చైర్మన్ మరియు సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు షేక్ ఫయాజ్, పి. మధుసూదన్ రెడ్డి, జి. సంజీవ, పీ. భిక్షపతి, కె. రాజు, పి. శ్రీనివాస్, పి. సత్యనారాయణ, బి. నర్సింలు, పి. నరేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, వై. సుజాత, బి. సౌందర్య, కె. వసంత, పి. కవిత, ఎం. మునీర్, టి. శంకర్, పి. లక్ష్మారెడ్డి, ఎం. లక్ష్మి, పి. శ్రీనివాస్ రెడ్డి, కె. రేనమ్మ, బి. రోహిణి, మన్నె రవీందర్, బి. చంద్రకళ, ఎన్. శ్రీనివాస్ రెడ్డి తదితరులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.










# వరంగల్ లో జాబ్ మేళా ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ ఆరా!

- **టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సింహ, సీఆర్ఓ ప్రదీప్, ఓఎస్డీ, స్పెషల్ ఆఫీసర్ తో భేటీ**
- **జాబ్ మేళా విజయవంతం చేయాలని మంత్రి సురేఖ ఆదేశం**



**హైదరాబాద్, వెలుతురు ఏప్రిల్ 07:**
తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు సోమవారం రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లోని తన నివాసంలో జాబ్ మేళా నిర్వాహకులు, ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సింహ, సీఆర్ఓ ప్రదీప్ రెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి ఓఎస్డీ నార్ల సుమంత్, స్పెషల్ ఆఫీసర్ శ్రీరాముల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, ఈ జాబ్ మేళకు హాజరవుతున్న కంపెనీల వివరాలు మంత్రి సురేఖకి వారు వివరించారు. అయితే, అత్యధిక నిరుద్యోగ యువతకి ఈ జాబ్ మేళను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి వారికి సూచించారు. జాబ్ మేళా కి హాజరయ్యే వారికి భోజనం, మంచి నీటి ఏర్పాటు చేయాలని... అందుకోసం తాను వ్యక్తిగతంగా ఆర్థికంగా కూడా సహకారం అందిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో... ఎండలు బాగా ఉన్నాయని... జాబ్ మేళాకు హాజరయ్యే వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. అక్కడ రెండు లేదా మూడు అంబులెన్స్ కూడా జాబ్ మేళా వద్ద ఉంచాలని ఎవరికైనా నిరుద్యోగులకు ఆ సమయంలో అనారోగ్యం లేదా అస్వస్థత ఏర్పడితే వాటి ద్వారా వారికి వైద్య సదుపాయం అందించవచ్చని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్, పోలీసులు, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బంది రాకుండా పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసుకునేందుకు తగిన ప్రణాళికలు రచించాలని మంత్రి సురేఖ వెల్లడించారు. కాగా, వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వివరాలను మంత్రి స్వయంగా తెలుసుకున్నారు. నిర్వాహకులు ఇటీవల మంత్రి చేత విడుదల చేయించిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో ప్రారంభం అవుతుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

- సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు



**అమరావతి, ఏప్రిల్7( వెలుతురు):**

రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి



**అమరావతి, ఏప్రిల్7( వెలుతురు):**

గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ జరిగినప్పటికీ మెడికల్ రిపోర్డులు మార్చి కోర్టుకు నివేదించారంటూ ప్రభావతిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ఫిబ్రవరి 7న మొదటి సారి ప్రభావతి విచారణకు హాజరైనప్పటికీ దాటవేత ధోరణలోనే సమాధానం ఇచ్చారు. ఎస్పీ దామోదర్ అడిగిన ప్రతీ ప్రశ్నకు తెలియదు, గుర్తులేదు అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో మరోసారి ప్రభావతిని విచారించేందుకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. నేడు, రేపు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయమే ప్రభావతి విచారణకు వచ్చారు. అయితే ఎస్పీ బిజీ షెడ్యూల్ ఉండటంతో మధ్యాహ్నం విచారణకు హాజరు అవ్వాలని చెప్పడంతో ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు.

# మహేశ్వరం హత్య కేసును ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**



యాక్సిడెంట్ ముసుగులో జరిగిన హత్య రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కలకలం రేపుతోంది. భూతగాదాల వివాదంలో శంకరయ్య అనే వ్యక్తిని హత్య చేశారు సోదరులు. పథకం ప్రకారమే హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వరసకు అన్నదమ్ములు అయ్యే వ్యక్తుల మధ్య భూ తగాదా హత్యకు దారి తీసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆస్తి కోసం అన్నను హత్య చేసి యాక్సిడెంట్‌గా మలిచే ప్రయత్నం చేశారు, కానీ చివరకు దొరికిపోయారు. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టి చంపారు నిందితులు. 30 ఏళ్లుగా మృతుడు గూడెపు శంకరయ్య, గూడెపు నర్సింగ్‌రావుల మధ్య భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శంకరయ్యపై గతంలోనూ దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితం కోర్టు శంకరయ్యకు అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆయన సోదరుల్లో ఆగ్రహం కట్ట తెంచుకుంది. శంకరయ్యను ఎలాగైన హత్య చేయాలని ప్లాన్ వేశారు. ఇందుకోసం ప్రశాంత్ అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకున్నారు. ప్రశాంత్‌కు ఉన్న 12 లక్షల రూపాయల అప్పు తీర్చడంతో పాటు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అంగీకరించిన ప్రశాంత్.. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టాడు. దీంతో శంకరయ్య ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది శంకరయ్య భార్య కమల. ఈ క్రమంలో భిన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి.. చివరకు ఇది ప్రమాదం కాదు, హత్య అని తేల్చారు. ఈ కేసులో కొండని ప్రశాంత్, గూడెపు నర్సింగరావు, గూడెపు శ్రీనివాస్, కార్తీక్, కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. గూడెపు నర్సింగ్‌రావుకు తనకు సోదరుడి వరసయ్యే గూడెపు శంకరయ్యను కావాలనే హత్య చేయించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది.

# టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు

- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం అవగాహన

**హైదరాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**



మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు. రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూప్‌లలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళలకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్ధవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ.10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు. ఇక వీటిని ఎలా ఆపరేట్ చేయాలన్న దానిపై మహిళలకు ఆందోల్ జోగిపేట పట్టణంలోని మహిళా సమైక్యా భవనంలో 9 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీరికి డ్రోన్లు ఏ విధంగా అమర్చాలి వాటిలో వచ్చే చిన్న చిన్న సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పిస్తారు. ఇక రసాయనాలు, పురుగు మందుల్ని ఏ విధంగా కలిసి డ్రోన్లకు అమర్చాలి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా ఏ విధంగా ఆపరేట్‌పై తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు.

# ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డుల దరఖాస్తుకు అవకాశం


**హైదరాబాద్, ఏప్రిల్ 7, ( వెలుతురు)**




తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ కేవైసీ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది. వాస్తవానికి మార్చి 31 తేదీ వరకే ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు గడువు ముగిసింది. కేంద్ర ప్రభుత్వం మరో నెల పొడిగింపు ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఊరట కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకత నిర్ధారించడంతో పాటు అనర్హులకు కార్డుల ఏరువేతపై కేంద్రం ఫోకస్ చేస్తుంది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద రేషన్ కార్డుదారులకు పలు రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉచిత బియ్యం అందిస్తున్నాయని తెలిసిందే. మార్చి 31లోగా ఈకేవైసీ పూర్తి చేయని వారికి రేషన్ కార్డులు రద్దు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ సర్వర్లు ప్రాబ్లమ్ ఉండటం, లబ్దిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సంక్షేమం దూరం కావొద్దని భావించి కేంద్రం ఏప్రిల్ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నెలాఖరులోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు గతంలో పలుమార్లు గడువు పొడిగించింది. ఇటీవల ఏప్రిల్ 30 తేదీ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. ఈకేవైసీ ప్రక్రియ కోసం డెడ్ లైన్ పొడిగించడం ఇది నాలుగోసారి అని, ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్న వారికి ఇక భవిష్యత్తులోకి గడువు పొడిగింపు ఉందని కేంద్రం స్పష్టం చేసింది. పారదర్శకత కోసం, అక్రమాలు అరికట్టేందుకు చేసే ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయకపోవడం లబ్దిదారుల నిర్లక్ష్యమని అధికారులు అంటున్నారు. ఏప్రిల్ 30 తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేసుకున్న రేషన్ కార్డుదారులు మాత్రమే ప్రయోజనాలు పొందనున్నారు. తరువాత ఈకేవైసీ పూర్తి చేసుకోని రేషన్ కార్డు దారులకు బియ్యం, సహా రేషన్ సరుకులు అందించరు. అలాంటి రేషన్‌కార్డులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. ఈ ఈకేవైసీ ప్రక్రియను డీలర్లను సంప్రదించి పూర్తి చేయవచ్చు. గడువు ముగుస్తుందని మార్చి నెలాఖరులో రేషన్ షాపులకు క్యూ కట్టడం, ఆన్ లైన్ పోర్టల్ లో ప్రయత్నించడంతో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో ప్రభుత్వం మరో నెలల రోజులు ఈకేవైసీ గడువు పొడిగించింది. రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించి e-KYC ప్రక్రియను సులభంగా చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. చివరి తేదీ వరకు ఎదురుచూడకుండా వీలు చూసుకుని, సాధ్యమైనంత త్వరగా రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ పూర్తి చేసుకుని కార్డు రద్దు అవకుండా, లేక రేషన్ సరుకులు నిలుపుదల చేయకుండా జాగ్రత్త పడాలని చెబుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా తప్పకుండా ఈకేవైసీ ప్రక్రియను ఏప్రిల్ నెలాఖరులోగా చేసుకుని లబ్ధిదారులు కేంద్రం, రాష్ట్రం అందిస్తున్న ప్రయోజనాలను పొందాలని సూచించారు.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ నెల నుంచి సన్న బియ్యం అందిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారని తెలిసిందే. కొత్త రేషన్ కార్డులకు సైతం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని.. అప్లికేషన్లు పరిశీలించి జారీ చేస్తూనే ఉంటామన్నారు. రెండు రకాలుగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది ప్రభుత్వం. ఇదివరకే ఉన్న వారి కార్డులను సైతం అప్ డేట్ చేసి ఏటీఎం, పాన్ కార్డు తరహాలో ఉండే కార్డులను అందజేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల తెలిపారు.

# లీగల్ ఫైట్ కు రెడీ అవుతున్న తెలంగాణ

**హైదరాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**



ఏపీ సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ సర్కార్ న్యాయపోరాటానికి సిద్ధమైంది. రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు ప్రధాన నదుల అనుసంధాన ప్రాజెక్టులైన గోదావరి-బనకచెర్ల లింక్ స్కీం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్)పై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఇటీవలనే ఆమోదం తెలిపింది.సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై న్యాయనిపుణులు, నీటి పారుదల శాఖ స్టాండింగ్ కౌన్సిల్స్, అడ్వకేట్ జనరల్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు 1980 నాటి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డును, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని (ఏపీఆర్ఏ) నేరుగా ఉల్లంఘిస్తోందన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలైన కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరులోని 1.9 మిలియన్ల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2020 ఆగస్టులో వైఎస్ జగన్ సర్కార్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్)ను చేపట్టింది. ఈ పథకాన్ని కూడా సవాలు చేయాలని సమావేశం తెలంగాణ సర్కార్ నిర్ణయించింది.గోదావరి, కృష్ణా నదీ జలాల్లో తమకు రావాల్సిన న్యాయమైన వాటాను కాపాడుకుంటామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులు... నీటి పంపకాల ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి అవసరాలకు తీవ్ర ముప్పుగా మారుతాయని చెప్పుకొచ్చారు.సంబంధిత రెగ్యులేటరీ అథారిటీల అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా ప్రాజెక్టులను చేపడుతోందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండబోదని%ొ% అక్రమ నిర్మాణాలు, నీటి మళ్లింపును అడ్డుకునేందుకు సుప్రీంకోర్టులో ఈ అంశాన్ని లేవనెత్తుతామని ప్రకటించారు.రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టులో గోదావరి నది నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ ద్వారా 200 టీఎంసీల నీటిని రాయలసీమకు మళ్లించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేయాలని ప్రతిపాదించింది.పోలవరం లింక్ ప్రాజెక్టును 100 శాతం ప్రభుత్వ ఆధీనంలోని జల హారతి కార్పొరేషన్ పేరుతో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.కోట్ల వ్యయంతో చేపట్టిన ఆర్ఎల్ఐఎస్ ప్రాజెక్టు ద్వారా సంగమేశ్వరం సమీపంలోని శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు మూడు టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారు. శ్రీశైలం కుడి ప్రధాన కాలువ (ఎస్ఆర్ఎంసీ)లోకి పంపింగ్ చేసి నాలుగు జిల్లాల్లోని వివిధ సాగునీటి కాలువలకు నీరందించనున్నారు.ప్రాజెక్టుతో తెలంగాణకు తీవ్రస్థాయిలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంటుందని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే%ొ% సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), అపెక్స్ కౌన్సిల్ నుంచి ఆంధ్రప్రదేశ్ తప్పనిసరిగా అనుమతులు పొందలేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వీలు కల్పించే ఏపీ విభజన చట్టంలోని సెక్షన్లు 46(2), 46(3)లను ఉపయోగించుకుని కేంద్ర నిధులను పొందేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రయత్నిస్తోందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. అయితే ఇలాంటి నిబంధనలు చట్టబద్ధమైన అనుమతులు, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను అధిగమించలేవని హెచ్చరించారు.

## వైభవంగా రామయ్య పట్టాభిషేకం



**హైదరాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**
భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చుల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహెూత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహెూత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహెూత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

## ఉపాధ్యాయుడి ప్రాణాలు తీసిన ధూమపానం

**కోదాడ,ఏప్రిల్7( వెలుతురు):**
ధూమపానం ఓ ఉపాధ్యాయుడి ప్రాణాలు హరించింది. మద్యం మత్తులో సిగరెట్ వెలిగించిన ఓ ఉపాధ్యాయుడు దానిని ఆర్పివేయకుండా అలాగే నిద్రలోకి జారుకున్నాడు. దీంతో సిగరెట్ వల్ల మంటలు చెలరేగి ఆ ఉపాధ్యాయుడి సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగలి తండాకు చెందిన ధరావత్ బాలాజీ (52) నడిగూడెం మండలం చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉండడంతో మద్యం సేవించారు. సిగరెట్ తాగుతూ మంచంపై ఆరుబయట మంచంపై పడుకున్నారు. మత్తులో నిద్రలోకి జారుకోవడంతో సిగరెట్ మంచం నవారుపై పడి మంటలు చెలరేగాయి. దానికి కూలర్ గాలి తోడవడంతో భారీగా ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం, బాలాజీ మద్యం మత్తులో ఉండటంతో శరీరానికి మంటలు అంటుకుని అక్కడికక్కడే మృతిచెందారు. బాలాజీ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు.

## హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

- **కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు**



**హైదరాబాద్, ఏప్రిల్7 ( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి

**అమరావతి, ఏప్రిల్7 ( వెలుతురు):**
ఊరబండి ప్రభాకర్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం న్యాయవాదిని వెంటపెట్టుకుని మరీ రూరల్ డీఎస్పీ కార్యాలయానికి వచ్చారు ప్రభాకర్ రెడ్డి. కాగా.. ఈ కేసులో మరో ముగ్గురికి పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు గోపాలకృష్ణారెడ్డి సహా ప్రభాకర్ రెడ్డి, చైతన్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న ప్రభాకర్ రెడ్డి.. న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. కాగా.. గత పదిరోజులకు పైగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరారీలో ఉన్నారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ పోస్టింగ్‌లు పెట్టి పోలీసులకు సవాళ్లు విసురుతూ మరోవైపు పోలీసుల కంట పడకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. మధ్యాహ్నం హైకోర్టులో కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్‌లపై విచారణ జరుగనుంది. దీంతో హైకోర్టులో ఏం జరుగుతుంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఫిబ్రవరి 16న కాకాణిపై కేసు నమోదు అయ్యింది. క్వార్ట్జ్ అక్రమాల కేసులో ఇప్పటికే మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ కాకాణి పరారీలో ఉన్నారు. కాగా.. కాకాణి మంత్రిగా ఉన్న సమయంలో ఆయన స్వగ్రామమైన తోడేరుకు అతి సమీపంలో వరదాయపాలెం గ్రామంలో అక్రమ మైనింగ్ జరిగింది. 30 ఏళ్లుగా రుసుం మైన్స్... మైనింగ్స్ నడుపుతుండగా.. కాకిణి వారిని బెదిరించి, భయపెట్టి పారిపోయేలా చేయడంతో పాటు రుసుం మైన్స్‌ను హస్తగతం చేసుకున్నారు. దాంతో పాటు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కూడా పెద్ద ఎత్తున క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు సాగించారు. దాదాపు 61 వేల మెట్రిక్ టన్నులకు పైగా రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్‌ను తవ్వేసి చైనా వంటి దేశాలకు ఎగుమతులు చేశారు. నెల్లూరు అక్రమ మైనింగ్‌పై ఫిబ్రవరి 16న కాకిణిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు రావాల్సిందిగా పలుమార్లు నోటీసులు ఇచ్చారు. కానీ కాకాణి మాత్రం పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతూనే ఉన్నారు. ఈ క్రమంలో కాకాణి విషయంలో పోలీసులు సీరియస్‌గా ఉన్నారు. కాకాణి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో కాకాణి కదలికలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఇప్పటికే కాకాణికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. కనీసం నోటీసులను కూడా తీసుకోని పరిస్థితి. నెల్లూరులోని కాకాణి ఇంటికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసులకు అతికించారు. తర్వాత హైదరాబాద్‌కు వెళ్లగా.. అక్కడ కూడా మాజీ మంత్రి లేకపోవడంతో ఆయన బంధువులకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. అయితే మూడు సార్లు కూడా కాకాణి విచారణకు రాలేదు. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది నిందితులు ఉన్నారు. వారిలో ఇద్దరు మాత్రమే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. కాకాణితో పాటు మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

### మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్



**అమరావతి, ఏప్రిల్7 ( వెలుతురు):**
మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంద్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండేళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివశిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేష్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

# వేములవాడలో వింత ఆచారం



**కరీంనగర్, ఏప్రిల్7 ( వెలుతురు):**
శ్రీరామనవమి సందర్భంగా అంతట సీతారాముల కల్యాణం జరిగితే వేములవాడలో వింత వివాహాలు జరిగాయి. రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో సీతారాముల కల్యాణ శుభముహూర్తాన శివపార్వతులు జోగినిలు (ట్రాన్స్ జెండర్స్) శివుడిని పెళ్లి చేసుకున్నారు. ఓవైపు సీతారాముల కల్యాణం జరుగుతుంటే మరోవైపు స్త్రీ పురుష వయోభేదం లేకుండా వేలాదిగా తరలివచ్చిన శివపార్వతులు జోగినీలు, చేతిలో త్రిశూలం, నెత్తిన జిలకర బెల్లం పెట్టుకుని పెళ్లికూతురులా తయారై దేవుడిని పెళ్లి చేసుకున్నారు. త్రిశూలానికి భాషింగం కట్టి, మెడలో రుద్రాక్ష మాల, పసుపు కొమ్ము వేసుకొని ఒకరిపై మరొకరు అక్షంతలు చల్లుకుంటూ తలంబ్రాలు పోసుకుని దేవుడితో పెళ్లైనట్లు భావించారు. వేములవాడలో శ్రీరామనవమికి ఓ ప్రత్యేకత ఉంటుంది. రాజేరాజేశ్వరస్వామి సన్నిధిలో సీతారాముల కల్యాణంతో పాటు శివపార్వతులు జోగినిలు, ట్రాన్స్ జెండర్స్ శివుడిని పెళ్లి చేసుకుంటారు. ఒకే వేదికపై రెండు వివాహ సన్నివేశాలు వేములవాడలో కనిపించడం ప్రత్యేకత. ప్రతి ఏటా శ్రీరామనవమికి కన్నుల పండువలా సీతారాముల కల్యాణంతోపాటు శివపార్వతులు శివుడిని పెళ్లి చేసుకోవడం వింత ఆచారం అనాదిగా కొనసాగుతుంది. వింత ఆచారాన్ని రూపుమాపేందుకు శివపార్వతుల కోసం ప్రత్యేకంగా మహాశివరాత్రి తర్వాత శివ కల్యాణం నిర్వహిస్తున్నప్పటికీ ధారణ చేసుకునే శివపార్వతులు మాత్రం శ్రీరామనవమికే వేములవాడకు వచ్చి దేవుడిని పెళ్లి చేసుకోవడం విశేషం. అనేక దశాబ్దాలుగా సాగుతున్న శివపార్వతుల పెళ్లి విశ్వాసంతో మొదలై, ఆచారంగా పరిణమించింది. జీవనశైలిగా ఇక్కడ దర్శనమిస్తోంది. అలవికాని పేదరికం, తీవ్రమైన అనారోగ్యం, ఎదుగు బొదుగులేని జీవితం, నిరాశావహమైన భవిష్యత్తు వారిని దేవుణ్ణి పెళ్లి చేసుకునేలా చేస్తున్నాయి. వేదికపై ఓవైపు దేవతామూర్తులకు కళ్యాణోత్సవం వైభవంగా సాగుతుంటే, ఆ సన్నిధిలోనే జోగినీలు శివుడిని తమ నాధునిగా భావించి ధారణ చేస్తారు. కేవలం ఈ వివాహం కోసం రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా చత్తీస్గఢ్, మహారాష్ట్ర ల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తారు. తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నిజామాబాద్ ,జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, కొమరం భీం, మంచిర్యాల, ఆదిలాబాద్, జనగామ, వరంగల్, సిద్దిపేట, మెదక్ జిల్లాల నుండి ఎక్కువగా, ఇతర జిల్లాల నుండి సంఖ్య కాస్త తక్కువగా శివపార్వతులుగా మారిన స్రీలు,పురుషులు, పిల్లలు వేములవాడలో జరిగే శ్రీరామ నవమికి తప్పక హాజరవుతారు. సీతారామ చంద్రులకు తలంబ్రాలు సమర్పించే వేళ వేములవాడ రాజన్న సన్నిధిలో శివపార్వతుల వివాహ ఘట్టం తలంబ్రాల వర్షం కురుస్తున్నట్టు మారిపోతుంది. శివపార్వతులు నవమి రోజున శివుడిని తమ భర్తగా భావించి వివాహాన్ని పునరుద్ధరించుకునేందు కోసమే ఇక్కడికి వేల సంఖ్యలో తరలివస్తారు. శివపార్వతుల వివాహ సమయంలో వారి చేతుల్లోని త్రిశూలం గంటలమోతలు, కల్యాణ వేదిక ప్రాంగణమంతా వర్షపు జల్లుగా కురిసే తలంబ్రాలు, శివసత్తుల పూనకాలు అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. రుద్రాక్షలు మంగళసూత్రాలుగా, కాళ్లకు రాగిమట్టెలు, చేతికి త్రిశూలం ఇచ్చి వీరశైవులు వీరి పెళ్లి తంతును పూర్తి చేస్తారు. రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా సరే.. నవమి నాటికి జోగినిలు వేములవాడ చేరుకుంటారు. శివుడితో ధారణ పేరుతో తమ పెళ్లిళ్లు పునరుద్ధరించుకుంటారు. ఈ సంఖ్య లక్ష వరకు ఉండడం ఆశ్చర్యకరమైన విషయం. సీతారామ కల్యాణానికి ముందే శివపార్వతులు కొత్త దుస్తులు ధరించి, నుదుట పెద్ద బొట్టుతో, తలపై జీలకర్ర బెల్లం, చేతిలో త్రిశూలం, భుజానికి జోలె, అక్షింతలు పట్టుకొని శివుడితో వివాహానికి సిద్ధమవుతారు. ఇందులో వైవాహిక జీవితం గడుపుతున్న వారు కూడా ఉన్నారు. అనారోగ్య కారణాలు, జీవితంలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఇతరత్రా సమస్యలు తెలంగాణలో అనేక మందిని శివపార్వతులుగా మార్చడంలో దోహదపడుతున్నాయి. వేములవాడ దేవస్థానంలో శివపార్వతుల పెళ్లి తంతు వీరశైవులు నిర్వహిస్తారు. శివపార్వతులుగా మారేవారికి వీరశైవులు మెడలో రుద్రాక్షను మంగళసూత్రంగా వేస్తారు. కాళ్లకు రాగి మట్టెలు తొడిగి స్త్రీ, పురుష భేదం లేకుండా వారికి చీర కట్టిస్తారు. అనంతరం చేతికి త్రిశూలం ఇచ్చి శివుడితో పెళ్లి జరిపిస్తారు. దీంతో ఆయా స్త్రీ, పురుషులు శివపార్వతులుగా మారినట్టు భావిస్తారు. శివపార్వతులు కనీసం ఐదు ఇళ్లలో, శ్రావణమాసంలో కొన్ని వారాలపాటు భిక్షాటన చేస్తారు. శివుడిని పెళ్లి చేసుకున్న తరువాత శివుడి భార్యగానే కొనసాగుతున్న వారు ఉన్నారు. ఆర్థికంగా, సామాజికంగా మెరుగైన జీవనం గడుపుతున్న వారు, కుటుంబ జీవన వ్యవస్థలో కొనసాగుతున్న వారిలో కొందరు నవమి రోజు వేములవాడ వచ్చి ఈ ధారణ కార్యక్రమంలో పాల్గొంటారు. సీతారాముల కళ్యాణ శుభ ముహూర్తాన శివుడుని వివాహం చేసుకున్నట్లు భావించే శివపార్వతులు సాయంత్రం జరిగే శోభాయాత్ర లో హల్చల్ చేస్తారు. శివపార్వతులు జోగినిలు హిజ్రాలు డిజే సౌండ్స్ తో డప్పు నృత్యాలు చేస్తూ హంగామా సృష్టిస్తారు. రాత్రి పొద్దుపోయే వరకు ఆడి పాడిన శివపార్వతులు మరుసటి రోజు పోచమ్మకు బోనాల సమర్పించి విందు భోజనాలు ఆరగిస్తారు. శివుడిని వివాహం చేసుకున్న శివపార్వతులు రాజన్న సన్నిధిలో మొక్కులు చెల్లించి తిరుగు ప్రయాణం అవుతారు. మహిళలు, పురుషులే కాదు.. లోకజ్ఞానం తెలియని ఆడపిల్లను శివపార్వతులుగా మార్చే శివుడితో పెళ్లి తంతు ప్రక్రియ ధారణ పేరుతో వేములవాడ రాజన్న సన్నిధిలో ఏళ్ల తరబడి సాగిపోతూనే ఉంది. అటు ప్రభుత్వం, ఇటు పోలీసు యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు చిన్నారుల పెళ్ళికి అభ్యంతరాలు చెబుతున్నా, పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చిందే తప్ప.. ఆచారం మాత్రం యధావిధిగా కొనసాగుతూనే ఉంది. దైవభక్తితో సాగుతున్న వింత ఆచారం వికృత రూపం దాల్చకుండా ప్రభుత్వం పకడ్బంధీ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్ధు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



# హిట్ కోసం అఖిల్ ఎదురుచూపు

టాలీవుడ్ స్టార్ కిడ్స్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న వారిలో టాప్‌లో ఉంటాడు అక్కినేని అఖిల్. వివి వినాయక్ డైరెక్షన్‌లో 'అఖిల్' సినిమాతో లీడ్ యాక్టర్‌గా డెబ్యూ ఇచ్చిన ఈ అక్కినేని యాక్టర్ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాడు. 2023లో వచ్చిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో ఈ సారి సరికొత్త ప్రయత్నంతో సక్సెస్ కొట్టాలనే కసితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు అఖిల్. తాజాగా అఖిల్ 6 ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ప్రేమ కంటే హింసాత్మకమైన యుద్ధం మరొకటి లేదు.. అంటూ పిడికిల్ బిగించిన లుక్ ఒకటి రిలీజ్ చేశారు మేకర్స్. టైటిల్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. అఖిల్ చేతి మణికట్టుపై ఖడ్గంతో డిజైన్ చేసిన కడెంను చూడొచ్చు. అఖిల్ ఈ సారి ఏదో గట్టి ప్లాన్‌తోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. వినరో భాగ్యము విష్ణు కథ ఫేం మురళీ కిశోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు మేకర్స్.



# ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.



# ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్

## మరోసారి నెట్టింట ఫొటోలు చక్కర్లు


గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్థమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.





# ముంబాయిలో ఓదెల-2 హంగామా

నాగసాధువుగా తమన్నా భాటియా నటించిన సూపర్ నాచురల్ పాన్ ఇండియా థ్రిల్లర్ 'ఓదెల 2'. ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్'కి ఇది సీక్వెల్. అశోక్‌తేజ దర్శకుడు. డి.మధు నిర్మాత. సంపత్ నంది దర్శకత్వ పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ని ఈ నెల 8న ముంబయ్‌లో జరిగే ఓ ఈవెంట్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు. ఈ విషయాన్ని ఆదివారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలిపారు.




'ఈ సినిమా ప్రారంభోత్సవం కాశీలో చేశాం. టీజర్‌ను కుంభమేళాలో విడుదల చేశాం. ట్రైలర్‌ని ముంబయ్‌లో విడుదల చేయనున్నాం. తెలుగుతోపాటు హిందీ ట్రైలర్‌ని కూడా అదే వేదికపై విడుదల చేస్తాం. సినిమాపై అంచనాలు పెంచేలా ట్రైలర్ ఉంటుంది' అని మేకర్స్ తెలిపారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రంలో యువ, నాగమహేశ్, వంశీ, గగన్ విహారీ, సురేందర్‌రెడ్డి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాణం: మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్ వర్క్స్.

# నెక్ట్స్ సినిమా కోసం శంకర్ పక్కా ప్లాన్

ఇండస్ట్రీలో టైమ్ ఎప్పుడూ ఒకేలా ఉండదు.. కొన్నిసార్లు అది మన



మాట వింటుంది.. అప్పుడేం చేసినా చెల్లుతుంది. టైమ్ బాలేనపుడు అది చెప్పినట్లు మనం చేయాల్సి వస్తుంది. ఇన్నాళ్లూ శంకర్ మొదటిది చేసారు. ఇక ఇప్పుడు రెండోది చేయాల్సి వచ్చేలా ఉంది. ఈ మధ్య ఈయనకు టైమ్ పెద్దగా కలిసిరావట్లేదనేది కాదనలేని చేదు నిజం. సంక్రాంతికి వచ్చిన గేమ్ ఛేంజర్ ఫ్లాప్ అయింది. ఈ సినిమా కంటెంట్ ఎలా ఉన్నా.. బడ్జెట్ విషయంలో మాత్రం విమర్శలు ఎదుర్కొన్నారు శంకర్. డబ్బు నీళ్లలా ఖర్చు చేసారు.. షూట్ చేసింది సినిమాలో చూపించలేదనే విమర్శలొచ్చాయి. పైగా గేమ్ ఛేంజర్ ఫుటేజ్ 5 గంటలు అంటూ ప్రమోషన్స్ సమయంలో దర్శకుడు శంకర్ చేసిన కామెంట్స్ ఆయన్ని మరింత బ్యాడ్ చేసాయి. ఓ ప్లానింగ్ అంటూ లేకుండా 5 గంటల ఫుటేజ్ తీస్తే.. నిర్మాతకు ఎంత నష్టం అనేది ఐడియా లేదా అంటూ శంకర్‌పై సెటైర్లు పేలుతున్నాయిప్పుడు. ఈ సమయంలో ఈయన నెక్ట్స్ సినిమాల విషయంలో ఆసక్తి మొదలైంది. ఇన్ని రోజులంటే శంకర్ చెప్పినంత బడ్జెట్ ఇచ్చారు నిర్మాతలు.. ఇకపై కూడా ఈయనపై నమ్మకంతో అంతే ఇస్తారా అనేది ఆసక్తికరమే. గత పదేళ్లలో శంకర్ ట్రాక్ రికార్డ్ ఏమంత గొప్పగా లేదు. ఇండియన్ 3 కూడా వచ్చేవరకు అనుమానమే. ఇలాంటి టైమ్‌లో వీరయుగ నాయగన్ వేల్పరి ప్రాజెక్ట్ ప్రకటించారు శంకర్. ఆయన ఊహకు తగ్గట్లు వేల్పరి తీయాలంటే 1000 కోట్లు కావాలి. మరి అంత బడ్జెట్.. ఇప్పుడు శంకర్‌ను నమ్మి పెడతారా..? చూడాలిక.. ఏం జరగబోతుందో..?


# ధనుష్‌పై శివకార్తికేయ పైచేయి

కోలీవుడ్‌లో ఇప్పుడు మీడియం హీరోలదే హవా! యాంకర్‌గా వచ్చి ఆపైన సినిమాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఇవాళ తారాస్థాయిని చేరుకున్నాడు శివ కార్తికేయన్. అయితే... తమిళ చిత్రసీమలో ఇవాళ ఏ స్థాయి హీరోకూ సాలిడ్ హిట్స్ అనేవి పడటం లేదు. అజిత్ కు మంచి విజయం దక్కి చాలా కాలమే అయ్యింది. దాంతో అతని అభిమానులు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మీదే ఆశలు పెట్టుకున్నారు. ఇక విజయ్ ఇప్పుడు సినిమాల మీద కంటే... రాజకీయాల మీదనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. పొంగల్ కు రాబోతున్న 'జన నాయగన్' ఆయన చివరి చిత్రం అనే ప్రచారం బాగా జరుగుతోంది. ఇక రజనీకాంత్ 'జైలర్' సక్సెస్ తర్వాత వచ్చిన 'లాల్ సలామ్' ఆడలేదు. దాంతో ఆగస్ట్ 14న రాబోతున్న 'కూలీ'తో ఆయన తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని నమ్ముతున్నారు. కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మంచి విజయాన్ని అందుకున్నా... ఆ తర్వాత సోలోగా చేసిన 'ఇండియన్ -2' పరాజయం పాలైంది. ఇక విక్రమ్, శింబు, సూర్య, కార్తీ వంటి వాళ్ళు కూడా జయాపజయాలతో కుస్తీలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో శివ కార్తికేయన్ మూవీ 'అమరన్' దీపావళి కానుకగా వచ్చి ఏకంగా రూ. 300 కోట్ల గ్రాస్‌ను వసులూ చేసింది. ఈ మూవీతో అతను ఓవర్ నైట్ బిగ్ స్టార్ గా మారిపోయాడు. ప్రస్తుతం శివ కార్తికేయన్ సుధా కొంగర దర్శకత్వంలో 'పరాశక్తి' మూవీ



చేస్తున్నాడు. ఈ సినిమాకు అతను ఏకంగా రూ. 30 కోట్ల పారితోషికం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. చిత్రం ఏమంటే... హాలీవుడ్ సినిమాల్లో సైతం నటించిన ధనుష్ కూడా ఇంత రెమ్యూనరేషన్ డిమాండ్ చేయడం లేదట. ధనుష్ మొన్నటి వరకూ పది కోట్ల రూపాయలను మాత్రమే తీసుకునే వాడని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. హీరోగా, డైరెక్టర్‌గా ధనుష్‌కు మిశ్రమ స్పందనే లభిస్తోంది. అతని తాజా చిత్రం 'జాబిలమ్మ నీకు అంతకోపమా' తెలుగులోనే కాదు తమిళంలోనూ ఆడలేదు. ధనుష్ హీరోగా నటించిన 'సార్' సినిమా మంచి విజయాన్ని సాధించింది. గత యేడాది ధనుష్ నటించిన 'కెప్టెన్ మిల్లర్, రాయన్' చిత్రాలు విడుదలయ్యాయి. వాటికి మిశ్రమ స్పందనే లభించింది. దాంతో త్వరలో రాబోతున్న 'కుబేర' మీద ధనుష్ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. అలానే స్వీయ దర్శకత్వంలో 'ఇడ్లీ కడై' అనే సినిమాలో ధనుష్ హీరోగానూ నటించాడు. అది అక్టోబర్ లో వస్తోంది. మరి ఈ రెండు సినిమాలు హిట్ అయ్యి ధనుష్ సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడేమో చూడాలి. సో... ఓవర్ ఆల్ గా చూసుకుంటే... ధనుష్ కంటే కూడా ఇవాళ విజయాలలోనూ, పారితోషికంలోనూ శివ కార్తికేయన్ దే పైచేయిగా ఉంది.

## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా




**హైదరాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**
హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యూలేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

- మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు



**హైదరాబాద్,ఏప్రిల్7( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## యువతిపై అత్యాచారయత్నం

- ప్రతిఘటించి తప్పించుకున్న యువతి

**హైదరాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**



నగరంలో రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటు న్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

# సంక్షేమ పథకాలకు..నిధులు ఎలా.?

**హైదరాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**
రేవంత్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. వాటిల్లో ముఖ్యంగా రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వీటి అమలు కోసం భారీగా నిధులు కావాలి. దీంతో ఆర్థిక శాఖ అధికారులు నిధుల సేకరణపై ఫోకస్ పెట్టారు.తెలంగాణ ప్రభుత్వం రెండు సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంది. వీటి అమలు కోసం మూడు నెలల్లో దాదాపు రూ.15 వేల కోట్లు అవసరం అని తెలుస్తోంది. ఆ నిధుల సమీకరణకు ప్రత్యామ్నాయ వనరులు, రుణాలపై ఆర్థిక శాఖ ఫోకస్ పెట్టింది. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని.. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయనున్నారు.రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా.. ఇప్పుడు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అర్హులను ఎంపిక చేసి.. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్థిక సాయం మంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ పథకానికి రూ.6 వేల కోట్లు ఇస్తామని స్పష్టం చేసింది. జూన్ 2 నాటికి ఈ పథకం కోసం రూ.6 వేల కోట్లు నిధులు కావాలి.ఇక జూన్ నుంచే ఖరీఫ్ పంటల సాగు సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. రైతు భరోసాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు పంటలకు కలిపి.. రూ.18 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. వీటిలో రూ.9 వేల కోట్లను ఖరీఫ్ సాగుకు పెట్టుబడి కింద వ్యవసాయ శాఖకు విడుదల చేయాలి.ఈ రెండు పథకాల అమలు కోసం జూన్ నాటికి రూ.15 వేల కోట్లను ఆర్థిక శాఖ సిద్ధం చేయాల్సి ఉంది. దీంతో అధికారులు నిధుల సేకరణపై ప్రత్యేక దృష్టి







పెట్టారు. ఇతర శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కూడా మరిన్ని నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెల ఒకటిన ప్రారంభం కాగా.. ఈ నెల 8న బాండ్ల విక్రయం ద్వారా రూ.2 వేల కోట్ల నూతన రుణాల సేకరణకు ఆర్థికశాఖ ప్రయత్నాలు చేస్తోంది.మరోవైపు రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో.. ప్రభుత్వం ఈ ఏడాది ఇంధన శాఖకు బడ్జెట్‌లో రూ.21 వేల కోట్లు కేటాయించింది. వీటి నుంచి విద్యుత్ సంస్థలకు రాబోయే మూడు నెలల్లో రూ.5 వేల కోట్ల వరకు విడుదల చేయాల్సి ఉంటుంది. యువ వికాసం, రైతుభరోసా, విద్యుత్ రాయితీ నిధులు తప్పనిసరిగా విడుదల చేయాల్సినవే. అందుకే వాటికే ప్రాధాన్యమిస్తూ సమీకరిస్తున్నట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

ప్రభుత్వ భూముల విక్రయాల ద్వారా నిధులు సమీకరించవచ్చని తొలుత భావించారు. కానీ ప్రస్తుతం అది సాధ్యం కాదని తెలుస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం ఫోకస్ పెడుతోంది. కొత్త రుణాల సేకరణపైనే ఎక్కువగా ఆశలు పెట్టుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం పన్నుల ద్వారా వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్లు, పాత రుణాలపై వడ్డీలు, అసలు కిస్తీల చెల్లింపులకే సరిపోతోందని తెలుస్తోంది.ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఇవ్వాల్సిన నిధులను.. ఇతర మార్గాల ద్వారా సమీకరించక తప్పదని అధికారులు చెబుతున్నారు. అమలు చేయాల్సిన తేదీలు దగ్గరపడుతున్న నేపథ్యంలో.. అధికారులు కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

# కమలదళంలో కోల్డ్ వార్



**హైదరాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**
"రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు.. ఆయన హిందూ ధర్మానికి ఆదర్శం. సర్వం హిందూ ధర్మం కావాలన్నదే రాజాసింగ్ లక్ష్యం". ఈ మాటలు అన్నది మరెవరో కాదు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. సడెన్‌గా బండి అంతలా రాజాసింగ్‌ను ఎందుకు పొగడాల్సి వచ్చింది? హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు.. శ్రీరామనవమి శోభాయాత్రకు ముందు.. రాజాసింగ్‌ను బండి సంజయ్ ఎందుకు ఆకాశానికి ఎత్తారు? ఏదైనా వ్యూహం దాగుందా? మరెవరిపైనైనా మైండ్ గేమ్ ఆడారా? అనే చర్చ నడుస్తోంది.ఈమధ్య గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రెచ్చిపోతున్నారు. కిషన్‌రెడ్డి టార్గెట్‌గా తూటాల్లాంటి మాటలు వదులుతున్నారు. బీజేపీ పెద్ద లీడర్ ఓ మేకప్‌మేన్ అని.. అతని టేబుల్ సాఫ్ చేసే వాళ్లకే పదవులు ఇస్తున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. గౌతమ్‌రావును ఎమ్మెల్సీ కేండిడేట్‌గా ఎంపిక చేయడంపై రాజాసింగ్ కస్సుమన్నారు. అన్నిపదవులు మీవాళ్లకేనా? బీజేపీలో సీనియర్లు, కార్యకర్తలు లేరా? అంటూ కిషన్‌రెడ్డిపై డైరెక్ట్ అటాక్ చేశారు. ఇక, స్టేట్ బీజేపీ అధ్యక్షుడి ఎంపికపైనా తరుచూ కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తుంటారు. ముఖ్యమంత్రులతో బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసే వారికి కాకుండా.. నిఖార్సైన కాషాయ లీడర్లకు, ప్రజల కోసం పోరాటం చేసే వారికే ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలంటూ రచ్చ రాజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టడం వెనుకా.. తమ పార్టీ పెద్దలే ఉన్నారని కూడా కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ఇలా రెగ్యులర్‌గా కమలం పార్టీలో కలకలం రేపే రాజాసింగ్‌కు బండి సంజయ్ లాంటి బిగ్ లీడర్ సరిలేరు నీకెవ్వరూ అనే రేంజ్‌లో కితాబు ఇవ్వడం బీజేపీలో ఆసక్తిగా మారింది. శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పాతబస్తీలో వేలాదిమందితో భారీ శోభయాత్ర చేపట్టారు రాజాసింగ్. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినా ఇవ్వకున్నా.. శోభయాత్ర విషయంలో తగ్గేదేలే అని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు టెన్షన్ పడుతున్నారు. పార్టీ తరఫున రాజాసింగ్‌కు ఎలాంటి సపోర్ట్ లేకున్నా.. ఆయన తన సొంత ఇమేజ్‌తో పాతబస్తీలో మజ్లిస్ పార్టీ ముందు తొడగొట్టాలని చూస్తున్నారు. జై శ్రీరాం.. జై బీజేపీ.. జై యోగి.. జై మోదీ నినాదంతో రాజాసింగ్ ఓల్డ్ సిటీ హీరోగా నిలుస్తున్నారు. ఆయనలోని కరుడుగట్టిన హిందుత్వ భావాజాలం వల్లే.. రాజాసింగ్‌ను పార్టీ అధిష్టానం సైతం ఏమీ అనలేక పోతోంది. లేదంటేనా.. కిషన్‌రెడ్డి ఎప్పుడో తొక్కేసేవారని పార్టీ వర్గాలే అంటున్నాయి. గతంలో ముస్లింలపై ఓ కాంట్రవర్సీ కామెంట్ చేయగా.. ఆయన్ను పార్టీ నుంచి కొన్ని నెలలు సస్పెండ్ చేశారు. ఎన్నికల ముందు మళ్లీ కాషాయ టికెట్ ఇచ్చి.. పాతబస్తీలో బీజేపీకి రాజాసింగ్ మినహా మరెవరూ దిక్కులేరని చెప్పకనే చెప్పారు. అలా సోలోగా ఎదిగి.. బండి సంజయ్‌తో సో బెటర్ లీడర్ అనిపించుకునే స్థాయికి చేరారు రాజాసింగ్. బండి సంజయ్ కావాలనే రాజాసింగ్‌ను ప్రమోట్ చేస్తున్నారా? అనే డౌట్ కూడా లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో తీవ్ర వర్గపోరు నడుస్తోందనేది ఓపెన్ సీక్రెట్. కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు లాంటి వాళ్లు ఓ టీమ్ అంటారు. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, రాజాసింగ్ తదితరులు మరో వర్గంగా ముద్ర పడ్డారు. బండి సంజయ్ తరఫున రాజాసింగ్ గట్టిగా మాట్లాడుతుంటారు. అసలే ఫైర్ బ్రాండ్ లీడర్ కావడంతో ఆయన నోటికి కంట్రోల్ ఉండదు. కిషన్‌రెడ్డి మెతక లీడర్ అని.. ఆయన అధ్యక్షుడిగా ఉంటే తెలంగాణలో బీజేపీ బలపడే ఛాన్సే లేదని గతంలోనే రాజాసింగ్ రచ్చ చేశారు. తాజాగా, అధ్యక్ష మార్పు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రాజాసింగ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. బండి సంజయ్‌కు అనుకూలంగా స్టేట్‌మెంట్స్ పాస్ చేస్తున్నారు. అటు, కిషన్‌రెడ్డి మాత్రం ఈటల రాజేందర్‌కు కిరీటం కట్టబెట్టాలని గట్టిగా ట్రై చేస్తున్నారట. ఇలాంటి సందర్భంలో కిషన్‌రెడ్డిని రాజాసింగ్ కార్నర్ చేస్తుండటం.. రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు అంటూ బండి సంజయ్ అతన్ని పొగుడుతుండటంతో.. కాషాయ దళంలో కలకలం నెలకొంది.

# అదిలాబాద్ ఎయిర్ పోర్టు అడుగులు

**అదిలాబాద్, ఏప్రిల్7( వెలుతురు):**
విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్?లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో.. పౌరవిమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతో పాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు ఆయన క్లారిటీ ఇచ్చారు.స్థానిక ప్రజలు, పలు పార్టీల నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 29 జనవరి, 2025 నాడు లేఖ రాశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరామని అన్నారు. దీనిపై వారు రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ నిన్న లేఖ రాశారని చెప్పుకొచ్చారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ప్రధాని నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని చెప్పారు.'పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉంది. దీంతో ఆదిలాబాద్ తో పాటుగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల నుంచి.. విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసే విషయంలో చొరవ




తీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై నేను 7 జూలై 2022, 15 ఫిబ్రవరి 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాశాం. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే నేను ప్రస్తావించాను. అయినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.'అటు, ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 2021 అక్టోబర్ లో నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా నాటి సీఎంకి లేఖ రాశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కానీ ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. వారి నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని.. నేను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడుకి లేఖలు రాయడంతో పాటుగా వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశాను' అని చెప్పారు. వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ఇస్తే.. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుంది. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుంది. గత నెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను నేను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించాం' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ – ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకంలో భాగంగా.. దాదాపు 620 రూట్లలో ఇప్పటికే హైదరాబాద్‌కు 60 రూట్స్ (10%) ఆపరేషన్‌లో ఉన్నాయి. వరంగల్, ఆదిలాబాద్‌లో కూడా విమానాశ్రయాల సేవలు ప్రారంభిస్తే తెలంగాణకు ఉడాన్ కింద మరికొన్ని రూట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రజల ప్రయాణంతో పాటుగా.. ఈ ప్రాంతంలో వాణిజ్యాభివృద్ధికి కూడా తోడ్పడనుంది' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దీన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా.. వివిధ కారణాలతో రక్షణ శాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు ఈ విమానాశ్రయాన్ని తిరిగి యాక్టివేట్ చేయడం రక్షణశాఖకు, పౌర సేవలకు ఎంతో ఉపయోగపడనుంది. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి పట్ల నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం. విమానాశ్రయాల ఏర్పాటు వల్ల మన వ్యవసాయ ఉత్పత్తులు.. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మార్గం సుగమం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆయా విమానాశ్రయాల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించడంతో పాటుగా సంపూర్ణ సహకారం అందిస్తే.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు వీలైనంత త్వరగా ప్రజలకు సేవలందిస్తాయి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com